


## రాష్ట్ర ప్రజలు సుభీక్షంగా ఉండాలి

మధిర శివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం,రాహుల్ గాంధీ పేరిట పూజలు

మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 27, ఫిబ్రవరి 2025 16 పేజీలు




# ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి.. నేడే పోలింగ్

ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు గురువారం జరగనున్నాయి. గత 15రోజులుగా అభ్యర్దులు పోటాపోటిగా సాధారణ ఎన్నికలు తలపించే రీతిలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మొత్తం 19 మంది అభ్యర్దులు బరిలో ఉన్న ఈ స్థానానికి నేడు పోలింగ్ జరగనుంది.3ఉమ్మడి జిల్లాల పరిధిలోని 12 జిల్లాల నుంచి 25797 మంది ఉపాధ్యాయులు, తమ ఓటు హక్కును వినియోగి ంచున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ యుపిఎఫ్‌కు చెందిన నర్సిరెడ్డి, పిఆర్‌టియు అధికారిక అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి, బిసి సంఘాల మద్దతుతో స్వతంత్ర్య అభ్యర్థిగా రంగంలోకి దిగిన పూల రవీందర్ మద్యనే త్రిముఖ పోటి జరగనుంది. పిఆర్‌టియు రెబల్ అభ్యర్థి గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి బిజేపి మద్దతు ఇస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి కూడా గట్టి పోటి ఇవ్వనున్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు ఎవరికి మద్దతు ఇవ్వడం లేదని ప్రకటించాయి.బిజెపి మాత్రం అధికారికంగా తమ అభ్యర్థిని సర్వోత్తమ రెడ్డి రంగంలోకి దించి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి బండి సంజయ్‌లతో పాటు భారతీయ జనతా పార్టీ ఎంపీలు, ఈటెల రాజేందర్, కె.లక్ష్మణ్‌లు, తమ అభ్యర్థి గెలుపు కోసం 3 ఉమ్మడి జిల్లాలో సభలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్, భారసాలు ఈ ఎన్నికల్లో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని వాళ్ల అవకాశ వాద రాజకీయాల్లో ఓడించి టిఎస్‌యుఫిఎఫ్ రాష్ట్ర కమిటి పేర్కొంది. యుటిఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి 2019లో విడుదలైన ఎన్నికల్లో గెలుపొంది ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పనిచేశారని మళ్లీ ఆయనకి ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలపై పనిచేస్తారని యుటిఎఫ్ పేర్కొంటుంది. అలాగే మరో అభ్యర్థి కాంగ్రెస్ అధికార ప్రతినిధి టిపిఆర్‌టి వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి


2వ పేజీలో...






# అటవీ చట్టాల వెన్నులో.. ఆర్‌అండ్‌బి కత్తిపోట్లు

ఆర్‌ఎఫ్‌లో ఇంజనీర్ల ఇసుక తవ్వకాలు

కాంక్రీట్ పనులకోసం నిబంధలకు పాతర

ఎంపి ముందుగానే హెచ్చరించినా బేఖాతర్

పూసుగుంట రహదారిలో నిబంధనల ఉల్లంఘన

కోడిపుంజుల వాగు గుల్లగుల్ల

ఇది నిజమైతే కేసులు పెడతామంటున్న ఎఫ్‌డిఓ

ఆ సరుకు ఎక్కడిదో స్పష్టంగా తెలియదన్న ఇంజనీర్

అడవుల్లో ఇసుక తవ్వకాలు నిషేధమన్న కేంద్రప్రభుత్వం

అశ్వారావుపేట/దమ్మపేట ఏజన్సీ :ప్రభాతవార్త

కేంద్ర రిజర్వ్‌ఫారెస్ట్ నిబంధనలకు నిలువునా నిప్పెట్టి మరీ.,రోడ్లు భవనాలశాఖ ఇంజనీర్లు పూసుగ్గుంట అడవుల్లోని వాగు వంకల్లో భారీ ఎత్తున ఇసుకని సేకరిస్తున్నారు. తమకేదో డిఎల్‌సి అనుమతులున్నాయని నమ్మబలుకుతూ..,దాదాపు రూ. 4కోట్ల పైచిలుకు విలువైన కాంక్రీట్ కల్వర్టుల నిర్మాణంకోసం ఈ గ్రామానికి సమీపంలోని "కోడిపుంజులవాగు" "పెదచెర్వు" ల నుంచి టన్నులకు టన్నుల ఇసుకని కన్‌స్ట్రక్షన్ సైట్‌కి అక్రమంగా రవాణా చేసి లాట్లు పెట్టారు. నిజానికి ఆర్అండ్‌బి వారి ఎస్టిమేట్‌లో "గోదావరి" ఇసుకనే


2వ పేజీలో...





2వ పేజీలో...


# హరహర మహాదేవ.. శంభో శంకర

-శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

-భక్తులతో పోటెత్తిన శివాలయాలు

-అభిషేకాలు, లింగపూజ, ఉపవాసలు, జాగరణ

గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు

ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:

శైవక్షేత్రంలో హరహర మహదేవ.. శంభో శంకర.. ఓం నమ: శివాయ అనే నామస్మరణం మారుమోగింది. ఓం నమ: శివాయ అంటూ అఖిలాండ బ్రహ్మండనాయకుడు శంకరుడిని భక్తిప్రపత్తులతో పూజించారు. ఓం నమో శివా రుద్రాయ.. ఓం నమో స్థితి కంఠయ.. ఓం నమో హరరాగభరణాయ.. ప్రణవాయా.. డమడమ ఢమరుకనందాయా.. అనే పిలుపుతో భక్తకోటి పులకించింది. శివనామ స్మరణం సకాల పాపాలకు హరణం అని భక్తులు నమ్మకం ఉండడంతో ఎటు చూసిన

# అటవీ చట్టాల వెన్నులో ఆర్అండ్బి కత్తిపోట్లు

(మొదటి పేజీ తరువాయి..)



వాడాలని నిబంధన పెట్టుకున్నారు. ఆ నియమాన్ని కాళ్ళకింద తొక్కి రిజర్వ్ఫారెస్ట్ ఏరియాలోని వాగులు చెరువుల నుంచి పెద్దఎత్తున తవ్వకాలు జరిపారనేది ఖచ్చితం. ప్రభాతవార్త ప్రతినిధుల బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు అక్కడి గిరిజనులు కొందరు ఈ విషయాన్ని ధృవీకరించారుకూడా. వారి వాంగ్మూలాలు రికార్డయ్యాయి. కాబట్టి ఈ విషయంలో డిపార్ట్మెంట్గానీ, కాంట్రాక్టర్లు గానీ మరోమాట మాట్లాడి తప్పించుకోవాలని చూసే ఛాన్స్ లేదు. పైగా ఈ శాఖకు చెందిన ఓ అధికారి వద్ద విషయాన్ని ప్రస్తావించినపుడు ఆయన నీళ్ళు నమిలారు. " కాంట్రాక్టర్లయితే ఇసుకను గోదావరి నుంచే తెచ్చామని చెప్పారండీ.,తనకైతే అదెక్కడి సరుకో ఖచ్చితంగా తెలియదండీ" అనే సమాధానం చెప్పారంటే వ్యవస్థ ఎంత బాధ్యత లేకుండా కట్టుతప్పిందో వేరే చెప్పక్కర్లేదు. దీన్నిబట్టి మనకు తెలుస్తున్నదేమంటే.,ఇన్నికోట్ల అంచనాలతో నిర్మితమవుతున్న ప్రజాహిత పనుల పర్యవేక్షణ ఎంత లోపభూయిష్టంగా ఉందో పసిగట్ట వచ్చును. ఇసుకని నది నుంచే తెచ్చామని కాంట్రాక్టర్ చెప్పారట, ఈ ఇంజనీర్ సార్ నమ్మేశారట. అజమాయిషీ ఇంకెక్కడున్నట్లు. ఒక కల్వర్టు వద్ద మా ప్రతినిధులు వెళ్ళేసమయానికి అక్కడ కాంక్రీట్ పనులు జరుగుతున్నా, ప్రభుత్వ శాఖనుంచి ఏ ఒక్కరూ కనిపించలేదు.,గుత్తేదారు పెట్టుకున్న సూపర్వైజర్ తప్ప.

### ఇలా ఇసుక తవ్వడం నేరం : లోక్సభలో కేంద్రం

ఫారెస్ట్ కన్సర్వేషన్ ఏక్ట్-1980, ప్రకారం కేంద్ర రిజర్వ్ఫారెస్ట్ ప్రాంతాల్లో ఏవిధమైె తవ్వకాలు(ఇసుకతో సహా) చేయరాదని, ఏదేని అత్యవసర అవసరాప్పుడు తదనుగుణ నష్టపరిహారాలు చూపించి, ముందుగా అనుమతులు తీసుకుంటే తప్ప, రాష్ట్రాలకు ఈ విషయంలో ఎలాంటి అధికారాలు లేవని కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఇదివరకే స్పష్టం చేసింది. లోక్సభలో12.02.2021 తేదీన ప్రశ్న నెంబర్: 2044 కింద ఉత్తమ్కుమార్రెడ్డి(ప్రస్తుత నీటిపారుదల మంత్రి) అడిగిన ప్రశ్నకు ఈ సమాధానం వచ్చింది.

తెలంగాణా రాష్ట్రంలో ఎక్కడైనా గానీ అటవీప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందా ? అని ఆయన ప్రశ్నించగా "ఇవ్వలేదని అసలు ఇచ్చే అవకాశమే లేదని" ఆ మంత్రిత్వశాఖ స్పష్టంగా చెప్పింది. ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ ఎసెస్మెంట్ (ఈఐఎ) నోటిఫికేషన్-2006, అలానే మైన్స్ మినరల్స్ (డెవలెప్మెంట్ అండ్ రెగ్యులేషన్) ఏక్ట్-1957 ల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సస్టయినబుల్ శాండ్ మేనేజ్మెంట్ గైడ్లైన్స్(ఎస్ఎస్ఎంజి)-2016, ఎన్ఫోర్స్మెంట్ అండ్ మైనింగ్ గైడ్లైన్స్ ఫర్ శ్యాండ్ మైనింగ్ విధానాలకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఏదయినా అనుమతులు ఇస్తే తప్ప, దేశంలోని ఏ ఏజన్సీ కూడా రిజర్వ్ఫారెస్ట్ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు చేయరాదని కూడా లోక్సభలో తేల్చిచెప్పారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో అడవుల్లో నడుస్తున్న కల్వర్టుల నిర్మాణానికి గోదారి ఇసుకని తెచ్చుకోవాలని ఎస్టిమేట్లో పెట్టుకుని, అడ్డగోలుగా ఇలా బరితెగించి అటవీచట్టాలను అపహాస్యం చేసేస్తుంటే, బాధ్యత గల ప్రభుత్వ ఇంజనీర్లే అందుకు వెన్నుదన్నుగా ఉంటే ఇక వీళ్ళని ఏమనాలి. అబ్బే అదంతా నది ఇసుకేనని నమ్మించే ప్రయత్నం చేసినా, స్థానికుల వాంగ్మూలాలున్నాయి. శాస్త్రీయ అధ్యయనం చేసినా తేలిపోదా.

### ఎంపి ముందుగానే హెచ్చరించారు

ఈ మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యాన్ని సమకూర్చే క్రమంలో ఈమధ్య జరిగిన ఒక కార్యక్రమంలో ఖమ్మం ఎంపి రఘురామిరెడ్డి పాల్గొని ఆర్అండ్బి ఇంజనీర్లకు ఒక ముందస్తు సూచన చేయడాన్ని మరచిపోరాదు. కేంద్ర రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సివిల్ వర్కులు చేస్తున్నప్పుడు నిబంధనలను పాటించాలని, ఏ వస్తువు కావాలన్నా బయటినుంచే తెచ్చుకుని తీరాలని మరీ మరీ చెప్పారా లేదా. మరి ఈ సూచన్ని పాటించారా ? ఇదంతా వాగుల్లోనిదేనని ఏ చెట్టునడిగినా, ఏ పుట్టనడిగినా చెబుతాయి.

### హైలెవెల్ బ్రిడ్జిలు వద్దంటే చిన్నవి కట్టమనా ?

పూసుగుంట మారుమూల గ్రామానికి రహదారి నిర్మాణం అనివార్యం. దశాబ్దాల కాలంగా ఇక్కడ నివసించే అమాయక గిరిజనులు తమకు రవాణా సదుపాయం లేక దుర్భరజీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ మంజూరీలు నిర్మాణాలను మేం తప్పుపట్టడంలేదు. కానీ వాటి అమలుకోసం పెట్టుకున్న నిబంధనలకు తలదీపం పెడుతున్న విషయాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నాం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ (ఆర్ఓఎఫ్ఆర్-2006) సిఫార్సుల తేదీ 15.02.2024 లో పొందుపరచిన అంశాల్లో ఓ కీలకం కనిపిస్తుంది. "హైలెవెల్ బ్రిడ్జిలకు (హెచ్ఎల్బి) అనుమతి ఇవ్వడంలేదు కేవలం రహదారి నిర్మాణానికి మాత్రమే" అనే షరతు అందులో చాలా స్పష్టంగా ఉంది. హైలెవెల్ బ్రిడ్జిలకు అనుమతి లేదని నొక్కి చెప్పినప్పుడు మరి "లోలెవెల్" కి పర్మిషన్ ఉన్నట్లా ? అనే ధర్మసందేహానికి జవాబు కావాలి.

ఇదే ప్రస్తావనని అశ్వారావుపేట ఆర్అండ్బి డిఈఈ శ్రీనివాసరావు వద్ద తీసుకొచ్చినప్పుడు ఆయన ఒక ఆసక్తికర విషయాన్ని చెప్పారు. ఆయనేమంటారంటే ఫారెస్ట్ డ్వెల్లర్స్ ఏక్ట్-2006 ప్రకారం ఇదే అర్ధం వస్తుందన్నారు. రహదారి నిర్మాణం అంటే ఖచ్చితంగా ఎక్కడోక్కడ కల్వర్టులు ఉంటాయి కదా. అందువల్ల పరోక్ష అనుమతులున్నట్లే అని ఆయన అభిప్రాయం. ఐతే "డిఎల్సి అప్రూవల్లో హైలెవెల్ వంతెనలు కట్టడానికి అనుమతి లేదు" అంటూ ప్రత్యేకంగా చెప్పినప్పుడు పనిలో పనిగా "చిన్నపాటి వంతెనలు కట్టుకోవచ్చు" అనే పదాన్ని ఎందుకు వాడలేకపోయారో తెలియదు. డిఈఈ శ్రీనివాస్ అన్నట్లుగా "అండర్ సెక్షన్ 3(2)(ఎల్) ఆఫ్ ఆర్ఓఎఫ్ఆర్ ఏక్ట్ లో కూడా "హెక్టార్లోపు రహదారి" అని ఒక్కపదాన్ని మాత్రమే ప్రయోగించి వదిలేశారు తప్ప, లోలెవెల్ బ్రిడ్జిలు కట్టుకోవచ్చని ఎక్కడా చెప్పలేదు. చెప్పలేదు కాబట్టి కట్టుకోవచ్చని వీళ్ళు నాణాన్ని రెండో వైపు తిప్పి చూపించినా ధర్మసందేహానికి జవాబు మాత్రం రానట్లే. ఈ పాయింట్మీద లోతైన అధ్యయనాన్ని తర్వాతి సంచికలో అందించడం జరుగుతుంది.

### ఇసుకపై విచారణ జరిపిస్తాం : ఎఫ్డిఓ దామోదర్రెడ్డి

ఆర్ఎఫ్లో అడ్డగోలుగా ఇసుకని తవ్వేసి గుట్టలు పెట్టారనే విషయాన్ని ప్రభాతవార్త ఎఫ్డిఓ దామోదర్రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళినప్పుడు ఆయన దీనిపై స్పందించారు. తక్షణం విచారణ జరిపించి, ఇది నిజమైతే చట్టపర చర్యలు తప్పవని హెచ్చరించారు. చూద్దాం ఏం జరుగుతుందో.

# మానవ అక్రమ రవాణా నిర్మూలిద్దాం

## డిసిపి నరేష్ కుమార్

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 26 ప్రభాత వార్త

మానవ అక్రమ రవాణా ను నిర్మూలిద్దామని జిల్లా పోలీస్ డిప్యూటీ కమిషనర్ ఏ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు, పోలీస్ కమిషనర్ కార్యాలయం లో వెట్టి చాకిరి. మానవ అక్రమ రవాణా పై అవగాహన సమావేశం నిర్వహించారు, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రెండు విషయాల్లో నిర్మూలించడానికి పౌరులంతా సహకరించాలని పిలుపునిచ్చారు, తక్షణమే డయల్ 100, 112, 1098, నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు, కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పోపురి శివశంకర హరిప్రసాద్ రావు, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్పెక్టర్ బాలాజీ, సంస్థ నిర్వాహకులు కుటుంబరావు, రాజేష్, శ్రీనివాసరావు, కానిస్టేబుల్ భాస్కర్ రావు ,నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ స్థానానికి నేడే పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

మీ తరపున పనిచేస్తానని పేర్కొంటూ ఎన్నికల ప్రచారాన్ని సాగించారు.ఎన్నికల పరిశీలకులు మాత్రం యుపిఎఫ్, పిఆర్టియు, స్వతంత్ర్య అభ్యర్ధుల మద్యనే పోటి ఉంటుందని పేర్కొంటున్నారు. ఉదయం 8.00గంటల నుంచి సాయంత్రం 4.00గంటల వరకే పోలింగ్ జరగనుంది. తదనంతరం బ్యాలెట్ బాక్సులను ఖమ్మం వరంగల్ జిల్లాల నుంచి జిల్లా కేంద్రమైన నల్గొండకు తరలించి కౌంటింగ్ కేంద్రాల్లో భద్రపరుస్తారు. కౌంటింగ్ మార్చి 3వ తేదిన జరగనుంది.

## రాష్ట్ర ప్రజలు సుభీక్షంగా ఉండాలి

మధిర, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన సతీమణి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మిపురం లోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలో ని మృత్యుంజయ స్వామి ఆలయంలో రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ఏఐసిసి నాయకుడు ఎంపీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు.

## హరహర మహదేవ.. శంభో శంకర..

(మొదటి పేజీ తరువాయి..)



శివనామ స్మరణమే వినిపించింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శివరాత్రి వేడుకలు కన్నుల పండువగా, వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. అర్ధరాత్రి నుంచే శివాలయానికి భక్తులు చేరుకోవడంతో తెల్లవారు జాము నుండే శివలింగాలను దర్శించుకొనిభక్తులు అభిషేకాలు చేస్తూ మహా శివరాత్రి సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని శైవ పుణ్యక్షేత్రాలన్ని కిటకిటలాడాయి. జిల్లాలోని కూసుమంచి గణపేశ్వరాలయం, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల , కారేపల్లి మండలం కోటిలింగాల, పెనుబల్లి మండలం నీలాద్రీశ్వరాలయం, మధిర లోని మృత్యుంజ స్వామి,తల్లాడ మండలం రామలింగేశ్వర దేవాలయం, సత్తుపల్లి కాకర్లపల్లి శివాలయం,బేతుపల్లి శివాలయం, నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, బ్రాహ్మణ బజార్లోని శివాలయాలు అందంగా ముస్తాబు చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న జాతరకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలిరానున్నారు.నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, సుగ్గలవారి తోట అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం,బ్రాహ్మణ బజార్లోని రామలింగేశ్వరస్వామి, రజక వీధిలోని అరుణాచలేశ్వరాలయం, నిజాంపేట శివాలయం, పిఎస్ఆర్ రోడ్ శివాలయం,ధ్వంస్లపురం శివాలయాలలో భక్తులతో పోటెత్తింది. భ్రమరాంబ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పట్టణానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకొని ఉపవాస దీక్షలను చేపట్టారు. శివాలయాలల్లో

భజనలు, కీర్తనలతో భక్తులు మహా శివరాత్రి జాగరణ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పురస్కరించుకొని ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటేలా జరిగాయి. మహా శివరాత్రి సందర్బంగా గుంటుమల్లేశ్వరస్వామి,భ్రమరాంబ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం ఉదయం 2:30గంటల నుంచి భక్తులచే అభిషేకాలు, నిత్య పూజా హోమాలు, రుద్ర హోమం సాయంత్రం నిత్యపూజా హోమాలు,బలిహరణలు,రాత్రి మహాన్యాసం,లింగోద్భవ కాలంలో ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. బారులు తీరిన భక్తులు శివుణ్ణి దర్శించుకొని పూజలు జరిపారు.

## మండలంలో ఘనంగా శివరాత్రి వేడుకలు






మునగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

శివరాత్రి వేడుకలు పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం నందు శివరాత్రి సందర్భంగా వేకువ జామునుండే వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవాలయంలోని శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పురోహితులు వారణాసి బుజ్జి రామయ్య శాస్త్రి , కిషోర్ శాస్త్రి లు శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు, మండల కేంద్రంతో పాటు చుట్టుపక్క గ్రామాల తాడువాయి వెంకటరాంపురం ఆకుపాముల మాధవరం రేపాల పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు తరలివచ్చి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈ అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు జైపాల్ రెడ్డి, జానకి రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, శెట్టిగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటలు ఆందోళనలో రైతులు



మునగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎండుతున్న పొలాలతో రైతులు ఆందోళన చెందుతున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని రేపాల, నరసింహుల గూడెం, సీతానగరం, జగన్నాధపురం, వెంకటరాంపురం, నేలమర్రి ,మాదారం తదితర గ్రామాల్లో ఏసంగి వరిపంట సేద్యం చేసిన రైతులు సాగునీళ్ల లేక తమ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు తగ్గి బోర్లు బావులు నీరు అందడం లేదన్నారు. మండల పరిధిలోని రేపాల గ్రామంలో చిట్యాల నారాయణరెడ్డి అనేరైతు తనకున్న నాలుగు ఎకరాలు భూమిలో వరి సాగు చేయగా పొట్టకి వచ్చిన పంట నీరులేక ఎండిపోవడంతో రైతు కంట పెట్టారు. ఏం చేయాలో దిక్కుతోచక చేసేదేమీ లేక ఆరుగాలం కష్టపడిన తన పంట పొలం కళ్ళేదుటే నీళ్లులేక బిడుగా మారి ఎండిపోతుంటే పొలంలో పశువులను, గొర్రెలనుమేపే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాను ఒక ఎకరానికి 30,000 చొప్పున ఖర్చు చేసి పంట వేస్తే శ్రీరామ్ సాగర్ కాలువ నీళ్లు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు రాక తన పొలం చేతి కి వచ్చి పొట్ట దశలో ఎండిపోయి తనకు తీవ్ర నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తనకు పంట నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

చండూరు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్యశిభిరాలలో భాగంగా ఈ నెల 23న చండూరు మున్సిపాలిటీలో 400మందికి పైగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 110మందిని హైద్రాబాద్‌కు చెందిన శంకర కంటి ఆసుపత్రికి కంటి ఆపరేషన్‌లకు పంపించారు. వారు ఆపరేషన్ అనంతరం చండూరుకు చేరుకుని మాట్లాడుతూ ఆసుపత్రివారు తమను బాగా చూసుకున్నారని, ఒక్కరూపాయి ఖర్చులేకుండా చండూరు నుండి హైద్రాబాద్‌కు తీసుకెళ్లి శంకర కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించ డంమే కాకుండా భోజన వసతి కల్పించి, మందులు, కళ్లజోళ్లు ఇచ్చి పంపించా రని సంతోషం వ్యక్తం చేశారు. సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఋణ పడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ చేయించుకుని వచ్చినవారికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బూతరాజు దశరథలు పండ్లు, జ్యూస్‌లను అందించారు. నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు వైద్యశిభిరాలను నిర్వహి స్తుం దని, త్వరలోనే చండూరు మరొక కంటి వైద్య శిభిరం ఉంటుందని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### ఓటు హక్కును వినియోగించుకోనున్న 85మంది ఉపాధ్యాయులు



కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపిడివో జి. రవీందర్‌బుధవారం తెలిపారు. పోలింగ్ గురువారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందన్నారు. మొత్తం 85మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. వారిలో 65 మంది పురుషులు, 20 మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వారు ఓటు హక్కును వినియోగించుకో నున్నారని తెలిపారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రానికి బ్యాలెట్ బాక్స్‌లతో పాటు సిబ్బంది చేరుకున్నారని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై బి. సాయికుమార్ తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పక్షాల శ్రేణులు సహకరించాలని వారు కోరారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవాలు



కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణోత్సవాలు కామేపల్లిలోని బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయం లో బుధవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. తెల్లవారుజాము నుండే మండల పరిధిలోని తాళ్ళగూడెం, ఊట్కూరు, మర్రిగూడెం, గోపాలపురం, రామకృష్ణాపురం తదితర గ్రామాల నుండి వందలాది మంది భక్తులు శివాలయంకు చేరుకొని ప్రదక్షిణలు చేసి శివుని దర్శనం చేసుకున్నారు. అనేక మంది తమ మొక్కులు చెల్లించుకుని అభిషేకాలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో బలగం భార్గవ్ శర్మ అవధాని వారి బృందం, తుంగతుర్తి రామకృష్ణ శర్మ, నర్సింహాశర్మ నేతృత్వంలో శివునికి పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, మహాన్యాస పూర్వక ఏకాదశి, రుద్రాభిషేకం,



నీరాజన మంత్రపుష్పం, శాంతి వచనం, పెళ్ళికుమారుడు చేయటం అనంతరం శివఃపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఓం నమశివాయ హర హర మహాదేవ అంటూ ఓం కారనాథంతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, మహాంకాళి రామనర్సింహా గుప్తా, బండి శ్రీనివాస్, దమ్మాలపాటి శివాజి, గొట్టుపర్తి ఉపేందర్‌రావు, రాఘవేంద్రరావు, నగేష్, సాయికుమార్, మోసం కృష్ణమూర్తి, కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ వి. సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్నిక జరగనున్న నేపథ్యంలో పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండలంలో 37 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మేరకు తహశీల్దార్ దగ్గరుండి ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సత్యనారాయణ, జానిమియా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు





తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం శ్రీ షిరిడి సాయిబాబా మందిర 17వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయంలో మామిడి తోరణాలను అలంకరించి, అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత 17 సంవత్సరాల నుండి సాయిబాబా వార్షికోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరగనుండగా బుధవారం నుండి శుక్రవారం వరకు కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో సాయినాధునికి పాలాభిషేకం నిర్వహించారు.

## నూతనకల్ శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్‌లోని శ్రీ నాగ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ యువజన నాయకులు అడపా అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. నూతనకల్‌లో కొలువై యున్న శ్రీ నాగ మల్లేశ్వర స్వామి వారి ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాగమయికి ఘన స్వాగతం పలకగా కార్యక్ర మంలో నాయకులు కాపా సుధా కర్, ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, రాయల రాము, వారాల అజయ్, గణేశుల రవి, గోగుల వెంకటయ్య, అమర్లపూడి చింటు, గుర్రం శ్రీను, కళ్యాణపు శ్రీనివాసరావు, కొమ్మినేని ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు శైవక్షేత్రాలకు పోటెత్తారు. శివనామస్మరణతో పట్టణంలోని దేవాలయాన్ని మారుమ్రోగాయి. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయం, ఐటిడిఏ రోడ్డులోని శ్రీజయదుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీవెంకటేశ్వర కాలనీలోని శివాలయం, వివిధ దేవాలయాల్లోని శివలింగాలను దర్శించుకుని భక్తులు అభిషేకాలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు మహిళా భక్తులు ఒకపొద్దు దీక్షలను పాటించారు. ఆయా దేవాలయాల్లో రాత్రి వేళ



జరిగిన శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. జాగారాలను ఆచరించారు. భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు పలు సౌకర్యాలను కల్పించారు.

**-విశ్వేశ్వర స్వామికి ఐటిడిఏ పీవో బీ.రాహుల్ దంపతులు ప్రత్యేక పూజలు**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐటిడిఏ ప్రాంగణంలోని శివాలయంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు దర్శించుకున్నారు. బుధవారం దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ .. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో శివాలయం పూజారులు నీలకంఠ శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో



భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరులు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**-నర్సాపురంలోని చిన్నఅరుణాచలక్షేత్రంలో భక్తుల శివరాత్రి పూజలు**
**-12 జ్యోతిర్లింగాలకు భక్తులే స్వయంగా అభిషేకాలు**
**-శివనామస్మరణతో మారుమ్రోగిన చిన్నఅరుణాచల క్షేత్రం**


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం



గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో శివపార్వతుల కళ్యాణం



బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా చిన్నఅరుణాచల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. భక్తులే స్వయంగా అక్కడ ఉన్న 12 జ్యోతిర్లింగాలకు అభిషేకాలు నిర్వహించే అవకాశం శివాలయం కల్పించింది. శివుడికి స్వయంగా అభిషేకాలు చేసే సంతృప్తి భక్తుల్లో కలిసి ఉండడంతో అనేక మంది భక్తులు జ్యోతిర్లింగాలను దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు. అరుణాచలేశ్వర స్వామి సహస్ర లింగాన్ని దర్శనం చేసుకుని స్వామి వారి



కృపకు పాత్రులయ్యారు. శివరాత్రి సందర్భంగా అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతృప్తిని కలిగించిందని పలువురు భక్తులు అభిప్రాయ పడ్డారు. ఆలయంలో ఉదయం నుంచే అభిషేకాలు నిర్వహించారు. బుధవారం లింగోద్భవ అభిషేకం, ఏకాదశి రుద్రాభిషేకం, స్వామి వారి కళ్యాణాన్ని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకుని భక్తులు నర్సాపురంలోని చిన్నఅరుణాచల క్షేత్రానికి పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బుధవారం అర్ధరాత్రి జరిగే స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించేందుకు అనేకమంది భక్తులు దేవాలయానికి చేరుకుని జాగరం చేసి కళ్యాణ క్రతువును వీక్షించారు. శివనామస్మరణతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తమిళనాడు రాష్ట్రంలో అరుణాచలక్షేత్రాన్ని దర్శించుకునేంత అనుభూతిని చిన్నఅరుణాచల క్షేత్రంలో పొంది భక్తి పారవశ్యం చెందారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-నేడు ఓటు హక్కును వినియోగించుకోనున్న 253 మంది ఓటర్లు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్, జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఈ తరుణంలో భద్రాచలం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 81లో గురువారం పోలింగ్ జరగనుంది. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నట్లు, మొత్తం 253 మంది ఓటర్లు ఈ పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా ఓఎస్‌డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం పరిశీలించి అధికారులకు, పోలీసు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు భద్రాచలం సీఐ బరపాటి రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# సన్నాలు ఇవ్వకుండా దొడ్డు బియ్యమా? స్మగ్లర్లకు ఇతర రాష్ట్రాలకు వరం !

(పరకాల ప్రభాత వార్త ) :
ప్రభుత్వం ఆహార భద్రత కార్డుల ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం దొడ్డు రకం కావడంతో ఆ అన్నాన్ని తినలేక పోతున్నారు. పాలకులు ఉచితంగా అందిస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని స్మగ్లర్ల కు అందిస్తూ సన్న రకం బియ్యాన్ని కొని తింటున్నారు. కాగా దొడ్డు రకం బియ్యం ఇతర రాష్ట్రాలకు ఆహారాన్ని అందిస్తోంది. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత ప్రజలకు ఆ బియ్యం ఇడ్లీ,దోశ లాంటి వంటలలో ఆ ప్రాంత ప్రజలు వరంగా భావిస్తున్నారని, పరకాల ప్రాంతంలో దొడ్డు బియ్యాన్ని బియ్యం మాఫియా డాన్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని తెలిసింది. అయితే వీళ్ళు మహిళ ఏజెంట్లను పెట్టుకొని దొడ్డు రకం బియ్యాన్ని కొనుగోలు చేసి ఒక రహస్య గోదాంలో అనుమానం రాని విధంగా డంప్ చేస్తారు. కిలో దొడ్డు బియ్యాన్ని రూ. 7కు ఖరీదు చేస్తారు. పరకాల ప్రాంతంలోని పల్లెల్లో అర్ధరాత్రి సమయంలో నిరుద్యోగ యువతను తీసుకెళ్లి దొడ్డు రకం బియ్యాన్ని సంచులలో నింపి తరలిస్తుంటారని సమాచారం. అంతేకాకుండా దొడ్డు రకం బియ్యాన్ని తినని వారికి రేషన్ కార్డు ద్వారా ముద్ర వేసుకొని కిలోకు రూ. 7 ఇస్తుండడం కూడా గమనార్హం. పరకాల, మొగలపల్లి,చిట్యాల,రేగొండ ప్రాంతాల నుంచి లారీల కొద్దీ దొడ్డు రకం బియ్యం తరలిస్తున్నారు. ఎందుకు సంబంధించి ఒక మాఫియా డాన్ కాళేశ్వరం సిరోంచ ప్రాంతంలో కోట్లు గడిస్తున్నట్లు తెలిసింది. పల్లెల్లో సేకరించిన బియ్యాన్ని భూపాలపల్లి దాటేదాకా బియ్యం మాఫియా డాన్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకున్నట్లు బహిరంగ రహస్యం. కొన్ని సందర్భాల్లో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని అడ్డుకునే వారు వస్తే వారి మీద దాడులకు పాల్పడడం ఆ మాఫియా డాన్ రివాజు. కాగా ప్రభుత్వం ఇచ్చే రెండు రకం బియ్యానికి బదులుగా సన్న బియ్యం ఇచ్చినట్లయితే ప్రజలు తినేవారు కదా అని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత రేషన్ బియ్యం దొడ్డు రకం కన్నా సన్న బియ్యానికే ఖర్చు తక్కువ వస్తుందని కేసీఆర్ హయాంలో విజ్ఞులు తెలిపిన పాలకులు ఈ విషయం దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని పలువురు అంటున్నా సంక్రాంతికి సన్నాలు కూని రాగాలు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది చేరువకు వస్తున్నా ఆ కూత మూతపడిపోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ఏ పథకమైన సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. సర్వేజనా సుఖినోభవతి అని వల్లిస్తున్నారు.



# చదువు మన తొలి రాతలను మార్చుతుంది - చదువుతో పాటు సంస్కారం నేర్పుతుంది..

**- ఘనంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం: ఎంఈవో ప్రభుదయాళ్**



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కొత్త గూడెం మండల విద్యాశాఖాధికారి ప్రభు దయాల్, సింగరేణి కాలరీస్ కొత్త గూడెం ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ ఉపేందర్‌బాబులు మాట్లాడుతూ... చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం, నైతిక విలువలు కూడా నేర్పించాలని అన్నారు. చదువును వ్యాపార దృష్టితో చూడకూడదని, సత్ సమాజం నిర్మాణం కోసం భావి భారత పౌరులను తీర్చిదిద్దే సేవ దృక్పథం తో పని చేయాలని కోరారు. పకృతి సహజమైన వాతావరణంలో, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. అమ్మ ఔన్నత్యాన్ని, నాన త్యాగాన్ని చాటుతూ చిన్నారులు ప్రదర్శన, "వైద్యం నారాయణో హరి " అంటూ డాక్టర్ల సేవ, సెల్ ఫోన్ ల వల్ల కుటుంబ సభ్యుల మధ్య దూరాలు ఎలా పెరుగుతున్నాయో తెలుపుతూ చేసి దృశ్య రూపం, రంజాన్ మాసం విశిష్టత తెలుపుతూ చిన్నారులు చేసిన ప్రదర్శన ఖిదేశం కోసం జీవిద్దాంఖి అంటే చిన్నారులు ప్రదర్శించిన దేశ భక్తి గీతం. తల్లి తండ్రులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య ,12 వార్డు మాజీ కౌన్సిలర్ కే. విజయలక్ష్మి. కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సమద్, ప్రధాన ఉపాధ్యాయులురాలు పర్వీన్ సుల్తానా, టిచర్లు, లక్ష్మీ ప్రసన్న, శీరీషా, నీలా, సల్మా, సరస్వతీ, లతీఫా, ఖాజా నుసరత్. తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సీఎంకు మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటాం

**- మాదిగ జేపీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



యస్.సి.ల రిజర్వేషన్ 18శాతం పెంచాలని, అప్పుడే యస్.సి.వర్గీకరణ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏ.ఐ.సి.సి.అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి వివేక్ వెంకటస్వామి లెటర్ రాయటం, యస్.సి.వర్గీకరణ అడ్డుకుందామని కుట్రలో బాగమని భావిస్తున్నామని, కుంటి సాకులు చూపి యస్.సి.వర్గీకరణ జరగకుండా ఎవ్వరు? ఎవ్వరి పక్కన చేరి,వర్గీకరణకు చట్ట బద్దత కాకుండా అడ్డుకుంటున్నారో మాదిగ మేధావులు గమనిస్తున్నారని మాదిగ జేపీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగలు జీవితాంతం ఋణపడి ఉంటామని చెప్పారు. బుధవారం రోజు రామాంజనేయకాలనీలో ప్రత్యేకంగా కలిసిన మీడియా సమావేశంలో ఇష్టా,గోష్టిగా యస్.సి.వర్గీకరణపై ఇటీవలన జరుగుతున్న పరిణామలపై ఆయన మాట్లాడారు. ఈ రెండు రోజుల క్రితము మొదట నుంచి యస్.సి.వర్గీకరణను వ్యతిరేకిస్తున్న, అన్ని పార్టీలను కూడా మ్యానేజ్ చేయగలిగే బడా పారిశ్రామిక వేత్త, అన్ని పార్టీలలో తన పదవుల కోసం వెళ్లిన వివేక్ వెంకటస్వామీ ఈ రాష్ట్రంలో యస్.సి.వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట బద్దత కల్పించాటానికి కృషి చేస్తుంటే, అదే కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఈ వివేక్ వెంకటస్వామీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఏ.ఐ.సి.సి.అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి యస్.సి.రిజర్వేషన్ 18 శాతం పెంచి,తెలంగాణలో వర్గీకరణ చేయాలని లెటర్ రాయటం అంటే,యస్.సి.వర్గీకరణ కాకుండ మరల కుట్రలో భాగమే అని బావిస్తున్నా మన్నారు.

## శివాలయంలో ఉచిత వైద్య శిబిరం

జూలూరుపాడు, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని పాపకొల్లు లో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఎండలు అధికమవుతున్న నేపథ్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పార్వతి, ఆశలు నాగమణి, బుచ్చమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ డైరెక్టర్ హేమ్లను పరామర్శించిన యల్లంకి, లకావత్ గిరిబాబు

జూలూరుపాడు, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా గ్రామ పంచాయతీ చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ లకావత్ హేమ్లను బుధవారం టిఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబులు పరామర్శించారు. ఇటీవల పెరాలసిస్ చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న హేమ్లాను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నరూ. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి, రెడ్డిబోయిన రాము, మద్దిబోయిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ పోస్టర్ విడుదల

రుద్రంపూర్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

వికె 7 ఇంక్లైన్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. మార్చి 10వ తేదీన వీకే 7 ఇంక్లైన్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం జరుగుతున్న సందర్భంగా వాల్ పోస్టర్‌లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పివీకే గ్రూప్ మైన్స్ ఏజెంట్ రవీందర్, వీకే 7 యాక్టింగ్ మేనేజర్ వైవీ రావ్, పీవీకే గని యాక్టింగ్ మేనేజర్ సలీం, ఏఐటీయూసీ వైస్ ప్రసిడెంట్ కె. రాములు, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఉపేందర్ బాబు, ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రసిడెంట్ రజాక్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి మహోత్సవంలో భక్తి శ్రద్దలతో పాల్గొని భక్తులందరూ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని భక్తులను కోరడం జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విరివిగా విరాళాలు అందించి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకొనుటకు సహకరించాలని ఏజెంట్ రవీందర్ భక్తులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పివికె ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎస్కె హుమాయూన్, కుమార్ రావ్, ఐఎన్టీయూసీపిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, సీఐటీయూ శ్రీనివాస్ అధికారుల యూనియన్ నాయకులు ఉపేందర్, సేఫ్టీ ఆఫీసర్ కిషోర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆలయ పూజారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లీం ఉద్యోగులకు రంజాన్ మాసంలో ఒక గంట ముందు రిలీవ్ ఇవ్వాలని వినతి

రుద్రంపూర్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మన సింగరేణి కంపెనీలో కూడా పనిచేసే ముస్లిం ఎంప్లాయిస్ అందరికీ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని డ్యూటీ సమయానికి ఒక గంట ముందు రిలీవ్ అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిఎం పర్సనల్ కవిత నాయుడును కలిసి మెమోరెండం ఇవ్వడం జరిగింది. ఇందుకు జిఎం సానుకూలంగా స్పందిస్తూ.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రజాక్, జనరల్ సెక్రెటరీ ఆసిఫ్ బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సవీర్, ఖాసీం, జానీ, సిబాహతుల్లా, హైదర్, గౌస్,అతహర్ తదితర సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శివపార్వతుల కల్యాణం

రుద్రంపూర్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



గౌతంపూర్‌లోని రామాలయం ఆవరణలో ఉన్న శివాలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గౌతంపూర్‌లోని ఈ శివాలయానికి చాలా ప్రత్యేకత ఉందని భక్తుల నమ్మకం. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తగిన మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, గోపు కుమారస్వామి, వెంకటరమణ, కాసర్ల సమ్మయ్యలు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో శివరాత్రి ప్రత్యేక పూజలు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖభద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణం శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ నెల 24 సోమవారం నుండి 28వ తేదీ శుక్రవారం వరకు 5 రోజులు జరుగుచున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవములలో భాగంగా బుధవారం మహాశివరాత్రి సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున 3.00 గంటలకి మంగళ వాద్యముల తీర్థపు బిందె, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, తదుపరి 8 గంటల నుండి ఏకవార రుద్రాభిషేకములు, ప్రాతఃకాల హోమములు, అర్చనలు, తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరిగినవి.రాత్రి 8 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారికి, శ్రీ గంగా స్వర్ణదుర్గ అమ్మవార్లను యిచ్చి కళ్యాణ వేదిక యందు స్మార్తాగమ సంప్రదాయ ప్రకారముగా అత్యంత వైభవముగా కళ్యాణ మహోత్సవము జరపబడినవి. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణమును తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కల్యాణం

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



పాల్వంచలోని ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు శివాలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాల నడుమ కల్యాణ క్రతువును జరిపించారు. వేలాది భక్తజనం వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి మనసారా తరించారు.



## స్వచ్ఛ సర్వేక్షణ్2024 లో జాతీయస్థాయిలో గ్రేటర్ వరంగల్ కు 4వ ర్యాంకు....

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



స్వచ్ఛ సర్వేక్షణ్2024 (ప్రస్తుతం) సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగం (పౌరుల స్పందన) జాతీయ స్థాయి లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రస్తుతం 4 వ స్థానం దక్కి ముందంజలో ఉన్నాము. దేశవ్యాప్తంగా టాప్ 100 యు ఎల్ బి లు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సాధించిన స్కోరు ఆధారం గా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ర్యాంకుల్లో గ్రేటర్ వరంగల్ కు 33,833 మంది నగర వాసులు బల్దియా అందిస్తున్న సేవల పై సానుకూలంగా స్పందించి అభిప్రాయాలు తెలియజేసిన నేపథ్యం లో ఈ విభాగం లో 4వ ర్యాంకు లో కొనసాగుతుంది. బల్దియా కంటే ముందు వరుసలో ఆంధ్ర ప్రదేశ్ నుండి విజయవాడ విశాఖ పట్నం తో పాటు మహారాష్ట్ర నుండి పింప్రి చించ్వాడ్ తొలి మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. నగర ప్రజలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి 4 వ స్థానం దక్కడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేస్తూ మార్చి మొదటి వారం వరకు ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చునని ఇందులో పెద్ద సంఖ్యలో నగర వాసులు పాల్గొని ఈ విభాగం లో మొదటి స్థానం దక్కేలా అభిప్రాయాలు అందజేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు ఫీడ్ బ్యాక్ దోహదం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లకు పిఆర్టియు మద్దతు

### తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్ (ఆర్కే)

ప్రభాత వార్త ఏల్కతుర్తి

ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లలో ఓటు వేయబోతున్న వివిధ యాజమాన్యాల లో పనిచేయుచున్న. ప్రొఫెసర్లకు ,లెక్చరర్లకు , కేజీవీబీ ,మోడల్ స్కూల్ ,సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ లకు ,స్కూల్ అసిస్టెంట్లకు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో పనిచేసే గెజిటెడ్ హెడ్మాస్టర్లకు ,అసిస్టెంట్లకు, తెలుగు ,హిందీ పండిట్లకు ,పీఈటీలకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ ఈ సందర్భంలో అభినందనలు తెలుపుకుంటూ మాట్లాడారు. కుల మత వర్గ విభేదం లేని బడుగు బలహీన , అన్ని సామాజిక వర్గాల ఉపాధ్యాయులకు విశేషమైన సేవలను అందించిన,గతంలో ఎమ్మెల్సీగా పనిచేసి ఎమ్మెల్సీగావీరు పని చేసిన కాలంలో పొందినవేనని ఈ క్రమంలోమహిళా ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. రవీందర్ అన్న తన ఉపాధ్యాయ సర్వీసులో మరియు ఎమ్మెల్సీ సర్వీసులో అంకితభావంతో పనిచేసినటువంటి మచ్చలేని, అవినీతి , లేనివ్యక్తి అని ఈ సందర్భంగా తెలిజేశారు వారు .గెలుపు ఖాయమని (ఆర్కే )వెంకట్ వ్యక్తం చేశారు.

## పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేద్దాం

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేతలు గుమ్మడి నర్సయ్య



గుండాల ప్రభాతవార్త:

సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్( ప్రజా పందా )గుండాల, ఆళ్లపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల నిర్మాణ జనరల్ బాడీ గుండాల మండలంలోని పోతిరెడ్డిగూడెంలో కొమరం శాంతయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ జనరల్ బాడీలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా)రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ భారతదేశం చైనా తరహా అర్ధవలస ,అర్ధ భూస్వామ్య, పెట్టుబడిదారీ స్వభావము నుండి అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ దేశంగా మారిందని ఈ మారిన పరిస్థితి కనుగుణంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపందా) పార్టీ తన కార్యక్రమం, పందా , నిబంధనవళిని మార్చుకొని ముందుకు వెళుతుందని అన్నారు. భారతదేశంలో ఉన్న కమ్యూనిస్టు విప్లవ పార్టీలు మారిన పరిస్థితులను అధ్యయనం చేసి సరైన పందాను ఎంచుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తూ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని అన్నారు. దేశంలో ధనవంతులు రోజురోజుకు మరింత ధనవంతులుగా రూపాంతరం చెందుతున్నారని , పేదలు మరింత పేదలుగా మారుతున్న పాలకులు మాత్రం ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందని, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లేక లక్షల మంది వీధిన పడుతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేలాది ఎకరాల భూములను పారిశ్రామికవేత్తలకు అప్పగించడానికి కార్పొరేట్ కంపెనీలను ఆహ్వానిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పాలన సంవత్సరం గడిచిపోయిన ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, రైతు భరోసా , రేషన్ కార్డులు వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల పెన్షన్లు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు తదితర అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వారు దుయ్యబట్టారు. దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం హైదరాబాదులో మార్కెట్లను విస్తరింప చేయడానికి సులభతర వాణిజ్య విధానాన్ని అమలు చేస్తు, ప్రవేటు వ్యాపార విద్య ,వైద్య ,ఐటీ , సర్వీస్ ,సేవా రంగాల సంస్థలను పర్యాటక కేంద్రాలుగా విస్తరింప చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ను ఆదాని లాంటి దళారీ నిరంకుశ పెట్టుబడి దారుల సంస్థలకు అప్పగిస్తున్నారన్నారు. కార్పొరేట్ల వ్యాపార సంస్థల కోసం పర్యాటక రంగాల అభివృద్ధి కోసం అక్రమ కట్టడాల పేరుతో మూసి సుందరీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణ పేరుతో దశాబ్దాలుగా జీవిస్తున్న పేద ,మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చి వారి భూములను దురాక్రమణ చేస్తూ లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ పర్యాటక కేంద్రాలు చేయాలని మూసినదిని అభివృద్ధి పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందూత్వ రాజ్యం ఏర్పాటు లక్ష్యంతో ప్రజలపై ,ప్రజాస్వామిక వ్యవస్థలపై దాడులు కొనసాగిస్తూ, అనేక తప్పుడు కేసులు బనాయిస్తూ నిర్బంధిస్తుందని వారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో జమిలి ఎన్నికలను జరపాలని ప్రజాస్వామికంగా ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును తీసుకొస్తుందని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ జిల్లా , డివిజన్ ,మండల నాయకులు ఈసం శంకర్, మాచర్ల సత్యం, బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, వాంకుడోత్ అజయ్, గొగ్గెల వెంకటేశ్వర్లు, బొర్రా వెంకన్న, ఈసం సమ్మయ్య, తెల్లం రాజు, ఈసం చంద్రయ్య, పూనేం లక్ష్మయ్య, కల్తి పాపయ్య, సనప కుమార్, మోకాళ్ళ ఆజాద్, కోడూరి జగన్, పూనెంమంగయ్య, ఏదుల్ల రామనాథం, వూకే శ్రావణ్, దుగ్గి రాంబాబు, ఈసం లక్ష్మీనారాయణ, ధారావత్ వాగ్యా, ధరావత్ మోహన్, పాలకుర్తి శేఖర్, ధారావత్ ఆల్యా, తదితరులు పాల్గొన్నారు.




## మహాశివరాత్రి పూజల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు శివాలయాల్లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. పాత పాల్వంచ చింతలచెరువు కట్టపై వున్న ఆత్మలింగేశ్వరస్వామి దేవాలయంలో కొత్వాల పూజలు చేశారు. బొల్లోరుగూడెంలోని శ్రీలలితకామేశ్వర స్వామి దేవాలయంలో, దమ్మపేట రోడ్ శ్రీనివాస కాలనీ గుట్ట వద్ద గల శివాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ ళీజుళిరీ ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, సందు పరభాకర్, మిరియాల కమలాకర్, శివలెంక అశ్విని కుమార్, శనగా రామచందర్, నాగభూషణం, అజిత్ కుమార్, మస్నా శ్రీనివాస్, కేశబోయిన కోటేశ్వరరావు, ముడిక శ్రీనివాసరావు, చెరుకు అశోక్, మహీపతి వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో కొత్వాల ప్రత్యేక పూజలు

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం కేశవాపురం గ్రామాలలో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, లక్ష్మీదేవిపల్లి పంచాయితీలోని శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయాలలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ ఎస్వీఆర్కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, గంధం సతీష్, బానోత్ బాలాజీ, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో పోటెత్తిన శైవాలయాలు

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

శివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో దేవాలయాలకు తరలివచ్చి తెల్లవారుజాము నుంచే పూజా కార్యక్రమం నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కాకతీయుల కాలంనాటి పురాతన దేవాలయమైన శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయం, పట్టణంలోని శ్రీనివాస కాలనీ వద్ద ఉన్న శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ లలిత కామేశ్వరి దేవాలయంలో, గట్టాయిగూడెం, ఎన్ఎండిసి కాలనీ తదితర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.



## రాష్ట్ర చరిత్రలో నేరడ నిలుస్తుంది..

**- చిన్న పల్లెటూరు లో రాష్ట్రాల కబడ్డీ పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయం..**

**- నేరడ శివాలయంలో భట్టి దంపతులు పూజలు..**

చింతకాని ప్రభాతవార్త:

రాష్ట్ర చరిత్రలో నేరేడ గ్రామంలో నిలుస్తుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ చిన్న పల్లెటూర్లో రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు ఎంతో శ్రమతో కూడినటువంటి ఈ పోటీలు నిర్వహణలో క్రీడాకారులు స్నేహపూర్వకమైనటువంటి వాతావరణంలో పోటీలో తలపడాలని ఆయన కోరారు దేశ, రాష్ట్ర ప్రజలు సుభీక్షంగా ఉండాలని, మల్లు బట్టి విక్రమార్క దంపతులు నేరడ శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నాననీ ఆయన తెలిపారు , మధిర నియోజకవర్గంలో పలు శివాలయాలలో పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ





ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు అనంతరం మహాశివరాత్రి సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఏర్పాటు చేసిన రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యం, కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడపల్లి భాస్కర్, గౌడ్ నేతాజీ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు దూసరి నేతాజీ, దుసరి గోపాలరావు, పెరిక ప్రభాకర్, షేక్ పులుస, గోగుల ఆదినారాయణ, కాటిరాల మహేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు మహిళా సంఘం మండల అధ్యక్షురాలు తోటకూరి.ప్రగతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, యువజన కాంగ్రెస్ నాయకుల అధ్యక్షుడు కంచమర్తి రామకృష్ణ, మందనపు శ్రీనివాస్ నేరడ గ్రామ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు షేక్ అప్జల్, పెరిక నాగేశ్వరరావు, ఆలస్యం వెంకయ్య, నున్న నాగయ్య ఆలస్యం నరసింహారావు, వంకాయలపాటి మాధవరావు నున్న వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ లో మంత్రి పొన్నంప్రత్యేక పూజలు

**ఆలయ అభివృద్ధికి సహకరిస్తా పివిసోదరునికి హామీ**

**నీటి సమస్యను అధికారులే పరిష్కరిస్తారు: మంత్రి పొన్నం**

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*



మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగరలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రోజున మాజీ ప్రధాని పీవీ స్వగ్రామ లో ఉన్నఖి కైలాస కళ్యాణ క్షేత్రఖిఆలయంలో ఆలయ ప్రదక్షిణలు చేసి శివలింగానికి వేద పండితుల మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలోనేపివి సోదరుడు మనోహర్రావును కలిసి యోగ క్షేమాలు కనుక్కొని అనంతరం మంత్రి మాట్లాడుతూ వంగర చెరువు నడిబొడ్డులో వెలిసిన కైలాస కళ్యాణ క్షేత్ర ఆలయాన్ని ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన దర్శించుకుంటానని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. తాగు, సాగు నీటి సమస్య ఉంటే అధికారులకు తెలియజేయాలని అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించడం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అయిన చిట్టంపల్లి ఐలయ్య, అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాష్,ఒల్లాల రమేష్, మాచర్ల సదానందం,దస్తరి కిషోర్, కాలేరుశ్రావణ్, గజ్జల సురేష్, ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు పగడ్బంధిగా. ఏర్పాటు

**తహసీల్దార్ జగత్ సింగ్.... సిఐ పులి రమేష్.**

ప్రభాత వార్త. ఎల్కతుర్తి

మండలం కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీ ఏర్పాటు చేశామని స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రాడ్యుయేట్ ఓటర్లు 901.. టీచర్స్ ఓటర్లు 29 మంది.. గ్రాడ్యుయేట్ కి 1 సెంటర్ ఎల్కతుర్తి హైస్కూల్. టీచర్స్ కి ఒక సెంటర్ ఎల్కతుర్తి హైస్కూల్.. గ్రాడ్యుయేట్ సెంటర్లకు ఒక (పీఓ) పోలింగ్ ఆఫీసర్, నలుగురు (ఏపీవో) అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని పర్యవేక్షణలో ముందస్తు పరిసరాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా అన్నారు అలాగే టీచర్స్ సెంటర్ కు ఒక పీవో, ముగ్గురు ఏపీవోలను, సిబ్బంది ని కేటాయించినట్లు స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ అన్నారు ఈ కార్యక్రమములో సిఐ పులి రమేష్ పోలీస్ సబ్బంది ఉన్నారు...



## "హరహర మహాదేవ శంభో శంకర" స్మరణతో మార్మోగిన నీలాద్రిశ్వరుడి ఆలయం

**- పోటితత్తిన భక్తజనం..**

**- నీలాద్రిశ్వరుడిని దర్శించుకున్న ఎంపి రామసహాయం, రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే రాగమయి, సండ్ర, మువ్వా, వద్దిరాజు, దయానంద్**

పెనుబల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహా శివరాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని లంకపల్లి గ్రామం నీలాద్రి కొండల్లో కొలువైన శ్రీ నీలాద్రీశ్వరస్వామి దేవస్థానంలో పోటెత్తిన భక్తజనంతో "హరహర మహాదేవ శంభో శంకర" స్మరణతో మార్మోగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కోనేరులో పుణ్య స్నానాలను ఆచరించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 14 అడుగుల శివలింగానికి బ్రహ్మశ్రీ బోధనపు విజయకుమార్ గురువర్యులు, ఆస్ట్రాలజీ తిరుపతి వారిచే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, 2 లక్షల 25 వేల నేపాల్ రుద్రాక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాక్షలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు, భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారు.





**- దర్శించుకున్న పలువురు రాజకీయ నాయకులు..**

సుమారు 150 ఏళ్ళ చరిత్ర కలిగిన కాకతీయుల కాలం నాటి పురాతన దేవాలయం నీలాద్రి కొండల్లో కొలువైన శ్రీ నీలాద్రీశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు ఖమ్మం జిల్లా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, టిజిఐటిసి చైర్మన్ ముఖ్వా విజయబాబు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ స్వామి వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చీకటి చిన్న నర్సింహారావు, కమిటి సభ్యులు, దేవాదాయ శాఖ మేనేజర్ పాకాల వెంకట రమణ, ఆలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మృత్యుంజయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ సీఎం దంపతులు**

**-ఘనంగా స్వామివారి కల్యాణం**



**మధిర ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మధిర పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత మృత్యుంజయ స్వామి ఆలయం కు భక్తులు పోటెత్తారు. మంగళవారం అర్ధరాత్రి లింగోద్భవ సమయం లో మహా రుద్రాభిషేకంతో ఆరంభమైన స్వామివారి ప్రత్యేక పూజలు అభిషేకాలు బుధవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు



స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ సాంప్రదాయం మేరకు ఈవో జగన్మోహన్రావు స్వాగతం పలికారు. పూజల అనంతరం వీరికి వేదమంత్రోచ్చారణ తో కూడిన ఆశీర్వాదాన్ని ఆలయ అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ, ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అందజేశారు. బుధవారం అర్ధరాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అనంతరం రుద్రాభిషేక కార్యక్రమాలను వైదిక ఆగమశాస్త్రం ప్రకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

### -పర్యవేక్షించిన అధికారులు

బుధవారం నుండి మార్చి రెండో తేదీ వరకు జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల పర్యవేక్షణ ఈవో నేతృత్వంలో కొనసాగనున్నది. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు తాగునీటి ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ ఆరిగల సంపత్ కుమార్ పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. వైరా ఏసిపి రెహమాన్ తో పాటు ఖమ్మం సిపి ఆఫీస్ ఐటీ వింగ్ ఏసిపి ఎన్.వెంకటేష్ నేతృత్వంలో మధిర సీఐ డీ.మధు సర్కిల్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ లు తిరుణాళ్ళ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ప్రత్యేక ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి పరివేక్షిస్తున్నట్లు ఏసీపీలు తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ ఏ ఈ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యంత్రాంగం విధులు నిర్వహించారు.

### -దాతల దాతృత్వం

శివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఆర్యవైశ్య కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహా అన్నదానాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. మక్కెన ప్రింటర్స్ ఆధ్వర్యంలో యజమాని నాగేశ్వరరావు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

### -ఏటిలో రహదారి ఏర్పాటు పట్ల హర్షం



మధిర పట్టణాన్ని మడుపల్లి తో పాటు ఆంధ్ర పరిసర ప్రాంతాలను అనుసంధానం చేసే విధంగా వైరా ఏటిలో రహదారి నిర్మాణాన్ని మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు (బుజ్జి) ఆధ్వర్యంలో చేపట్టారు. దీంతో భక్తుల రాకపోకలకు సుగమం కావడంతో భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి బుధవారం భారీగా విరాళాలు సమకూరాయి. భద్రాచలం పట్టణంలోని తాతగుడికి చెందిన ఎం.సుశీల నిత్యాన్నదాన నిమిత్తం రూ.లక్ష విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావులకు అందజేశారు. ఈమె ప్రతి సంవత్సరం నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం సమర్పించడం విశేషం. అదేవిధంగా శ్రీస్వామి వారి ప్రచార రథం ద్వారా నెల్లూరి వెళ్ళి శ్రీస్వామి వారి కళ్యాణం నిర్వహించగా అక్కడి భక్తులైన సంతోష్, సాహిత్య దంపతులు శ్రీరామ నవమి పుష్పాలంకరణ నిమిత్తం రూ.12లక్షల విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు విరాళాలు సమర్పించిన వారికి భద్రాద్రి రామయ్య కృపాకటాక్షలు సిద్ధించాలని ఆశీర్వచనం అందజేశారు.



# వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయములో స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం మొదలు స్వామివారికి అభిషేకం చేయడానికి గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా, చుట్టుపక్కల గ్రామాల నుండి స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. సామూహిక అభిషేకాల అనంతరం అశేష భక్త జనుల నడుమ స్వామివారికి మధ్యాహ్నం 11:25 గంటలకు అభిజిత్ లగ్నంలో కనసాని కోటేశ్వరా చారి కావేరి, బొల్లు సాంబ దుర్గ భవాని, కొక్కొండ సత్యనారాయణ లలిత, మహదేవ చిన్న హేమంత్ చిన్నమ్మ దంపతులచే వేద పండితులు స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. మండలంలోని భక్తుల సహాయ సహకారాలతో, విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త కనసాని కృష్ణమాచార్యులు విజయలక్ష్మి దంపతులు శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తి శ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీధులలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలని, అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, కాకర్ల ప్రతాప్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, వనం వీరభద్రా చారి, కందుకూరి శ్రీనివాసాచారి, లక్కోజు వెంకటేశ్వర్లు, అక్కెర భాస్కరాచారి, లాయర్ రామచంద్రయ్య, డాక్టర్ కడార్ల కృష్ణ, బెజ్జంకి కనకాచారి, గోకవరపు లక్ష్మీనారాయణ, కనసాని మాధవాచార్యులు, కొడపాక సత్యనారాయణ, పోతోజు కొండయ్య, మహిసాక్షి వీర బ్రహ్మాచారి, గ్రామ విశ్వబ్రాహ్మలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**-నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్, జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నెంబర్ 87లో పోలింగ్ జరగనుంది. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు, మొత్తం 61 మంది ఓటర్లు ఈ పోలింగ్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్కుమార్సింగ్, దుమ్ముగూడెం పోలింగ్ కేంద్రాన్ని బుధవారం పరిశీలించి అధికారులకు, పోలీసు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్బాబు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# వీరభద్రుడికి రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలు బహూకరణ

**బూర్గం పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ... శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయిలో ఖమ్మానికి పేరు తీసుకురావాలి

### మిస్ ఇండియా డాక్టర్ పిడమర్తి స్నిగ్ధ
### క్రీడాకారులను అభినందించిన మిస్ ఇండియా పిడమర్తి స్నిగ్ధ



**ఖమ్మం ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:**
టేబుల్ టెన్నిస్ జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో బుధవారం మిస్ ఇండియా డాక్టర్ పిడమర్తి స్నిగ్ధ అభినందించారు .పట్టణాలకే పరిమితమైన టేబుల్ టెన్నిస్ క్రీడా ఖమ్మం లో ఈ స్థాయిలో జరగడం ఆశ్చర్యం గురిచేసిందని తాను ఎక్కువగా విదేశాల్లో ఉండటం వలన టేబుల్ టెన్నిస్ తరచూ ఆడుతూ ఉండేదాన్ని ఖమ్మం నివాసిగా మేము చదువుకున్న రోజుల్లో టేబుల్ టెన్నిస్ ఎక్కువ ఆదరణ లేదని, కానీ ఈరోజు ఈ చిన్నారుల టేబుల్ టెన్నిస్ క్రీడలను చూసి ఆశ్చర్యానికి గురయ్యానని భవిష్యత్తులో ఖమ్మం పట్టణానికి తెలంగాణ రాష్ట్రానికి టేబుల్ టెన్నిస్ లో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని పిడమర్తి స్నిగ్ధ తెలిపారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో రాణించిన ఖమ్మం, తల్లాడ క్రీడాకారులకు పిడమర్తి స్నిగ్ధ షూస్ బహుకరించి అభినందించారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణం నుంచి జాతీయ స్థాయి ఒకటో నెంబర్ క్రీడాకారుడు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుంచి తర్ఫీదు పొంది ఉన్నత శిఖలు అధిరోహించడానికి చూసి ఆశ్చ ర్యం గురవుతున్నానని, ఈ క్రీడకు అత్యంత పట్టుదల ఏకాగ్రతతో కూడుకున్న విజ్ఞత క్రీడా కారులు కావాలని ఆకాంక్షించారు. జిల్లా టేబు ల్ టెన్నిస్ అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల సాని విజయ్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో టేబుల్ టెన్నిస్ అభివృద్ధి కొరకు తమ వంతు బాధ్యతగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామని, దానిని త్వరితగతిని నేర్చుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఖమ్మం టేబుల్ టెన్నిస్ క్రీడాకారులని నిలపాలనేదే మా ఉద్దేశం అని దాని కొరకు స్టేడియం నుండే ఒక ప్రత్యేక ఇండోర్ హాల్ నిర్మాణం కొరకు ప్రయత్నాలు కొనసాగిస్తు న్నామని తొందర్లో ఆ కల నిజమవుతుందని పేర్కొన్నారు. భారత దేశ నెంబర్ వన్ క్రీడాకారుగా ఖమ్మం టేబుల్ టెన్నిస్ విద్యార్థి రావటం మా అందరి కృషి ఫలించిందని ఆశిస్తు న్నామని భవిష్యత్తులో ఉన్నత క్రీడాకారులను చేపట్టండి ద్వారా ముందు తీసుకుపోవడానికి తమ వెనకాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి కోచ్ సాంబ మూర్తి, యూనియన్ బ్యాంక్ పి వి ప్రసాద్, ట్రాన్స్ ఓ సాయినాథ్ తల్లితండ్రులు జిల్లా టేబు ల్ టెన్నిస్ అసోసియేషన్ బాధ్యులు ఎస్కె మజ ర్,పరిటాల చలపతి, జోజీ చాకో, పిట్టల కామే శ్వరి, గౌరిశెట్టి భవ్య చందు, ఆనం రాజేష్ లాల య్య ఇలప్రోలు, గద్దల రామారావు మణ ికుమారి ఆనంద్ , పర్సా పవన్ కుమార్, రవికు మార్, రెడ్డి సాయి శివ, ఈశ్వర్ కుమార్, అడ్వొ కేట్ లలిత , అనంతరెడ్డి, చైతన్య క్రీడాకాలను అభినందించారు .




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## నిబద్ధత కమ్యూనిస్టు యోధుడు ప్రసాదును కోల్పోయాం

### జాతీయ కార్యదర్శినారాయణ నివాళి

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు యోధుడు దివంగత జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాదునుపార్టీ కోల్పోయిందని జాతీయ కార్య దర్శి కంకణాల నారాయణ అన్నారు ఖమ్మంలో సందర్శ నిమ్నిత్త విచ్చేసిన ఆయనప్రసాద్ మృతి చెందిన న వ ం య ం ల ో అ ని వా ర్య కారణాలవల్ల రాలేకపోయానని పేర్కొన్నారు, అమరజీవి ప్రసాద్ మరణ వార్త విన్న సందర్భంలో తాను దిగ్భ్రాంతి గురయ్యానని తన బాధను వ్యక్తపరిచే, ఫోటు సతీమణి నిర్మల, కుమారుడు సాత్విక్, సోదరుడు పూర్ణ, సోదరీమణి కళావతి లను నారాయణ పరామర్శించారు, వారి కుటుంబ సభ్యులను అక్కున చేర్చుకొని ఓదార్చారు, పార్టీ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడవద్దని ప్రసాదు మరణం కమ్యూనిజానికి తీరని లోటని తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సహాయకార దర్శి దండి సురేష్, నాయకులు ఎర్రబాబు, ఏపూరి లతా దేవి, జమ్మల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

# మిర్చి రైతుకు మేలు జరిగేలా చూస్తాం

### మంత్రి తుమ్మల దృష్టికి తీసుకువెళతాం
### మిర్చి కొనుగోలుదారుల సిండికేటును అడ్డుకోవాలి
### రైతు సంఘాల డిమాండ్
### రైతు సంఘ నేతలతో సమావేశమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ



**ఖమ్మం ప్రభాత వార్త ప్రత్యేక ప్రతినిధి**

మిర్చి రైతులకు సాధ్యమైనంతవరకు మేలు జరిగే విధంగా శాయశక్తుల ప్రయత్నం చేస్తామని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్ల గర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ రైతు సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. రైతు సంఘాలు చేస్తున్న సూచనలు సలహాలు మేరకు మిర్చి రైతులకు మెరుగైన ధరలు కల్పించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వామపక్ష పార్టీల అనుబంధ రైతు సంఘాలు తో సహా ఇతర రైతు సంఘాలన్నీ కలిసి సంయుక్తంగా మిర్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, మార్కెట్లో కొనుగోలుదారులు సిండికేట్ అవ్వకుండా చూడాలని, ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్లతో దశల వారి ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతు సంఘాల ఆందోళన కార్యక్రమాల పిలుపుకు స్పందించిన మార్కెట్ కమిటీ బుధవారం ఆయా రైతు సంఘ నేతలను ప్రత్యేకంగా ఆహ్వానించి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చాంబర్లో సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ హనుమంతరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో వ్యాపారులను సమన్వయ పరుస్తూ, రైతులకు ధర విషయంలో అన్యాయం జరగకుండా చూస్తున్నామని రైతు సంఘ నేతలకు వివరించారు. సాధ్యమైనంతవరకు రైతులకు మేలు చేసేందుకే తమ కమిటీ ఆధ్వర్యంలో ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సిపిఐ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొండపర్తి గోవిందరావు, ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో మిర్చి వ్యాపారులు సిండికేట్ అయి ధరను తగ్గిస్తున్నారని ఆరోపించారు. సిండికేట్ కాకుండా మార్కెట్ కమిటీ అడ్డుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం నడుస్తున్న ధర రైతుకు ఎంత మాత్రం గిట్టుబాటు కాదన్నారు. క్వింటాకు 25 వేల రూపాయలు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చే మార్చి నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మిర్చికి గిట్టుబాటు ధరతో పాటు ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని అంశంపై తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా తాము చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని తమ పోరాటం రైతులకు మేలు చేసేందుకేనని వారు మార్కెట్ కమిటీ కి వివరించారు. ఇటీవల ఆయా సంఘాలు దర్శన వారి ఆందోళన కార్యక్రమాన్ని ప్రకటించారు ఆ కార్యక్రమాల్లో భాగంగా నేడు రేపు మంత్రులు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఇతర ప్రజాప్రతినిధులను కలుసుకొని మిర్చి ధర పెంచాలని ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్లతో వినతి పత్రాలు సమర్పించనున్నారు. మార్చి మూడవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కూడా నిర్ణయించేందుకు ఆయా సంఘాలు పిలుపునిచ్చి అందుకు అవసరమైన కార్యచరణను కూడా అమలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ పర్యటించి రైతులను కూడగట్టి భారీ ధర్నా చేసేందుకు ఆయా సంఘాలు సమాయత్తమవుతున్నాయి. రైతు సంఘం నేతలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలను సూచనలను తీసుకొని మిర్చి రైతులకు ఇంకా మేలు చేసేందుకు గల అవకాశాలను మార్కెట్ కమిటీ అన్వేషిస్తుంది. మొత్తం మీద బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రైతు సంఘ నాయకుల ఆలోచన విధానాన్ని వారిచ్చిన సూచనలు సలహాలను తీసుకొని మెరుగైన ధర కల్పించేందుకు నూరు శాతం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, రైతు సంఘం నాయకులు , దొండపాటి రమేష్, నల్లమల వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు మహమ్మద్ మోలానా, అడపా రామకోటయ్య, మిడి కంటి రమేష్, సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు , నాయకులు ఎస్కె మీరా , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రైతు సంఘం నాయకులు గుర్రం అచ్చయ్య , మలీదు నాగేశ్వరరావు, బందెల వెంకయ్య, ఆవుల వెంకటేశ్వర్లు , కోలేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# శంభో శివ శంకర..

**- శ్రీ నీలకంఠేశ్వరుడి ఆలయాల్లో పోటెత్తిన భక్త జనం**

**- అత్యంత భక్త శ్రద్ధలతో పూజలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :**

మండలంలో బుధవారం మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాలు పోటెత్తాయి. ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు మహా శివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం, కొండాయిగూడెంలోని శ్రీ మహా శైవ క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున గోదావరికి తరలి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి





నుండి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగాకాంతారావు, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డిలు మణుగూరు శ్రీనీలకంఠేశ్వరుని ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేంగా ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎస్సైలు ప్రసాద్, రంజిత్‌లు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**_తాసిల్దార్ అద్దంకి నరేష్**

**పినపాక ప్రభాత వార్త, పెట్రోల్ 26 :**



నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టుగా అయన తెలిపారు.మండలంలో 35 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని తెలిపారు.ఈ సైలెన్స్ పీరియడ్లో సభలు సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లోకల్‌లారీలకు కోల్ లోడింగ్ ఇవ్వాలి

**- వన్‌వీక్ టైం ఇస్తున్నాం**

**- లేనిపక్షంలో ఆందోళనలు చేస్తాం**

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :**

సింగరేణి మేనేజ్మెంట్ మణుగూరు ఏరియాలో లోకల్‌లారీలకు కోల్ లోడింగ్ ఇవ్వాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు లారీఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఓపెన్‌కాస్ట్‌లు తవ్వేందుకు భూములిచ్చి దుమ్ముధూళి తింటున్నామని, అయినప్పటికీ సింగరేణి మేనేజ్మెంట్ స్థానికులకు ఎలాంటి సహకారం అందించడం లేదన్నారు. ఎన్నోఏండ్లుగా లారీలకు బొగ్గు లోడింగ్‌పై 5వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. లారీలకు బొగ్గులోడింగ్ ఇవ్వకుండా సింగరేని యాజమాన్యం లోకల్ లారీఓనర్లను అనేక ఇబ్బందులు పెడుతుందన్నారు. ఇక సింగరేణిని క్షమించమని, వన్‌వీక్ టైం ఇస్తున్నామని లోకల్ లారీలకు లోడింగ్ ఇవ్వకుంటే బొగ్గుపెళ్లను కూడా కదలనివ్వమన్నారు. ఇప్పటికే



అనేకమార్లు సింగరేణి అధికారులను కలిసి విన్నవించడం జరిగిందని, అయినప్పటికీ లారీలకు లోడింగ్ పూర్తిగా ఇవ్వట్లేదన్నారు. అవసరమైతే వ్యాగన్ లోడింగ్ తగ్గించుకొని లారీలకు లోడింగ్ ఇచ్చేవిధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. మణుగూరు ఏరియాలో లారీఓనర్లు బొగ్గు లోడింగ్ లేకపోవడంతో ఇన్సూరెన్స్‌లు, ఫైనాన్స్‌లు, టాక్స్‌లు సక్రమంగా చెల్లించలేకపోతున్నారని, అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మొదట్లో మణుగూరు ఏరియాలో జీఎం లే లారీలు కొనుక్కునే విధంగా లారీఓనర్లను ప్రోత్సహించారని, ఇప్పుడు లోకల్ లారీలకు లోడింగ్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. లారీలకు బొగ్గులోడింగ్ పెంచాలని, స్థానిక జీఎం, పీవోలు, మైన్ మేనేజర్ల దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా సింగరేణి మేనేజ్మెంట్ లారీలకు బొగ్గు లోడింగ్ ఇచ్చే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.బాలసత్యనారాయణ, సెక్రెటరీ సురేందర్‌రెడ్డి, ట్రెజరర్ జైపాల్‌రెడ్డి, ఎం.నాగేశ్వరరావు, బి.రవి, ఎస్.రాఘవరెడ్డిలు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర..

**- శివనామ స్మరణతో మార్మోగిన శివలయాలు**

**పినపాక ప్రభాత వార్త, పెట్రోల్ 26 :**



మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి శైవ క్షేత్రం, చింతల బయ్యారంలోని శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం, సీతంపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయలు అత్యంత అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. బుధవారం తెల్లవారుజామున భక్తులు నది స్థానాలు ఆచరించి సైవక్షేత్రాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుగినేపల్లి గ్రామంలో ఇటీవలే ప్రతిష్టించిన శ్రీ శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టతో ఆలయానికి మరింత శోభ చేకూరింది. మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఉండడంతో శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రయాణానికి అనువుగా ఉండడంతో ఏటేటా ఇక్కడికి భక్తుల రాక పెరుగుతుంది. భక్తుల కోరిన కోరికలు తీరుతుండడంతో ఇక్కడికి భక్తుల రాక పెరుగుతుందని పూజారి,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దినదిన ప్రవర్తమానంగా భక్తిప్రతులతో వెల్లువిరుస్తున్న ఈ దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణం బుధవారం రాత్రి కన్నుల పండుగ జరిగింది.ఇక్కడ ఆలయ నిర్వాహకులు ప్రతి శివరాత్రి పర్వదినం రోజున సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు.అదేవిదంగా సీతంపేట,చింతల బయ్యారం గ్రామాలలో గల కాకతీయల కాలం నాటి శివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటికీటలాదాయి. నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చింతల బయ్యారం, సీతంపేట శివాలయాలలో ముక్కంటినీ దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకల సంపదలతో ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ప్రజలు వర్ధిల్లాలని పరమేశ్వరుని ప్రార్థించినట్లు తెలిపారు.ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సీతంపేట శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలను ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తీసుకున్నారు.భక్తులు సౌకర్యర్థం చింతల బయ్యారం గ్రామం గోదావరి వద్ద పోలీస్ రెవెన్యూ పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో తగిన భద్రత చర్యలు తీసుకున్నారు.

# మజ్జిగ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :**



మహాశివరాత్రిని పురస్కరించుకొని మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయం వద్ద బ. కొ త్త ల కం మణుగూరు వాసవీ, వాసవీ వనితా వైభవం క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్‌ల అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, బొగ్గవరపు అంజలిలు మాట్లాడుతూ .. ప్రతిఏటా మహాశివరాత్రి సందర్భంగా మణుగూరు శ్రీనీలకంఠేశ్వరుని ఆలయంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం ఆనవాయితీ అన్నారు. అందులో భాగంగానే ఈఏడు కూడా క్లబ్‌ల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరరావు, రీజనల్ చైర్మన్ దోసపాటి స్వర్ణ, ఐపీసీ బండారు నర్సింహారావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ చిట్లూరి శేషుబాబు, వాసవీక్లబ్ ట్రెజరర్ కంకటాల సాయి, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, కేసా రాజేంద్రప్రసాద్, సంకా శ్రీనివాసరావు, దోసపాటి ధర్మారావు, రాధాశ్యాంగుప్తా, చిత్తలూరి రమేష్, మురహరి, సుగ్గల సూర్యం, భాను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాభ్యాసలో సహపంక్తి భోజనాలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :**

మండలంలోని సంతోష్‌నగర్‌లోగల శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో బుధవారం మణుగూరు లయన్స్‌క్లబ్ సభ్యులు మేదరమెట్ల యాదగిరి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బర్త్‌డే కేక్ కట్‌చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు కముజు చంద్రమోహన్, వన్నం కృష్ణమోహన్, జాగిరపు చంద్రశేఖర్, పసునూరి రాము, రామకృష్ణ, కృష్ణ, గణేష్, రేష్మిక, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శివ నామస్మరణతో మార్మోగిన శివ క్షేత్రాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని శివ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. శివరాత్రి పర్వదిన శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. మోతే పట్టి నగర్ లోని మోతే గడ్డ ఆలయానికి తెల్లవారుజాము నుండే భక్తులు క్యూ కట్టారు. పెద్ద రావి గూడెం శివాలయం ,నాగినేని ప్రోలు శివాలయం, బూర్గంపహాడ్ శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి జరిగే స్వామివారి కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు చేశారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మోతే గడ్డ వీరభద్ర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండి స్వామి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. ఆంధ్ర ప్రాంతమైన చింతలగూడెం, ఎటపాక నుండి భక్తులు కాలినడకన వీరభద్రుని దర్శించుకున్నారు. మండల పరిధిలోని మోతే పుష్కర ఘాటు నుండి స్వామివారి దర్శనానికి ప్రతి సంవత్సరం నాటు పడవల ద్వారా భక్తులు వెళ్లేవారు. అయితే ఈ సంవత్సరం గోదావరిలో నీళ్ల తక్కువ ఉండడంతో కాలినడక ద్వారానే స్వామివారి దర్శనం చేసుకున్నారు . కొంతమంది భక్తులు విఐపి లు ఆలయ పరిసర ప్రాంతాల వరకు నాటు పడవలలో. వెళ్లారు .భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేశారు. ఆలయం పరిసరాల లో మంచినీటి సౌకర్యం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం తో భక్తులు ఇబ్బందులు పడ్డారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### -వీరభద్రుని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటేశ్వర్లు మోతిగడ్డ వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. డీఎంహెచ్ ఓ భాస్కర్ కుటుంబ సమేతంగా వీరభద్రుని దర్శించుకున్నారు.



### -పోలీసు బందోబస్తు :

మోతే గడ్డ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాలతో సిఐలు ఎస్ఐలు కానిస్టేబుళ్ళ సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ సంవత్సరం నీళ్ల తక్కువ ఉండడంతో కాలినడకని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎక్కువ దూరం నడవలేని వారు వీఐపీల కొరకు నాటు పడవలను ఏర్పాటు చేశారు. విఐపి ల దర్శన సమయంలో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాల్వంచ సీఐ సతీష్, ఎస్పై రాజేష్



ముందస్తు చర్యలు చేపట్టారు. నాటు పడవల నుండి ప్రయాణించేటప్పుడు బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో పరిమితమైన ప్రయాణికులను ఎక్కించి సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యమిచ్చారు. అదనపు ఎస్ఐ నాగబిక్షం, పాల్వంచ రూరల్ ఎస్పై సురేష్, లతోపాటు బెటాలియన్ ,సివిల్ కానిస్టేబుల్ ,సుమారు 80 మంది బందోబస్తులో పాల్గొన్నారు. అలాగే క్యూ పద్ధతి ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా మహిళ కానిస్టేబుల్ తో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి జరిగే శివకళ్యాణం సమయంలో గోదావరి పరివాహక ప్రాంతం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.



### -అన్నదాత సుఖీభవ
### -ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

మోతే గ్రామం నుంచి వెళ్లే భక్తులు గోదావరిలో నీళ్ల తక్కువగా ఉండడంతో కాలినడక నే భక్తులు స్వామివారిని దర్శించుకుని తిరిగి కాలినడకనే వచ్చిన భక్తులకు అధికారులు సరైన మంచినీటి వసతి కల్పించకపోయిన ఆలయ కమిటీ,గ్రామస్తులు ఆధ్వర్యంలో మోతె పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానంలో భక్తులు తృప్తిగా భోజనం చేసి అన్నదాత సుఖీభవ అని దీవించి వెళ్లారు. అన్నదానం ఏర్పాటుచేసిన ఆలయ కమిటీకి , స్థానికులకు భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



### -ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు ఆలయ ప్రాంగణం

పుష్కర్ ఘాట్ వద్ద బూర్గం పహాడ్ మండల ప్రభుత్వ వైద్యులు ఏఎన్ఎంలు ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### -పెద్దరావిగూడెం తరలిన మండల వాసులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బూర్గం పహాడ్ మండలం లో ఉన్న పెద్ద రావి గూడెం కేదారేశ్వర స్వామి తెలంగాణ వచ్చిన తర్వాత ఆంధ్ర లో కలిసిన కేదారేశ్వర స్వామి ఆలయానికి మండల నుండి భారీగా భక్తులు తరలి వెళ్లారు. ప్రతి ఏటా స్వామిని దర్శించుకోవడానికి నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర, లక్ష్మీపురం, సారపాక తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

### -బూర్గంపాడు శివాలయం లో శివరాత్రి పర్వదినం

బూర్గంపాడు శివాలయంలో శివరాత్రి పర్వదినం రోజున తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పంచామృత అభిషేకం రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా మేళా తాళాలతోకోలాటాల నడుమ కనులవిందుగా జరుగును. ఈ కళ్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### -నాగినేనిప్రోలురెడ్డిపాలెం శివాలయంలో భక్తుల కిటకిట

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున 4.30గంటల నుండి అభిషేక కార్యక్రమం అనంతరం 9 గంటలకు రుద్రహోమం జరిపించారు. భక్తులతో ఆలయం పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం 6 గంటల నుండి కోలాటం నృత్యాలు అనంతరం 7 గంటల నుండి అన్నప్రసాద కార్యక్రమం రాత్రి 9 గంటల నుండి ఎదుర్కోలు కార్యక్రమం తదుపరి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేటి ఉదయం వసంతోత్సవ సాయంత్రం4 గంటల నుండి కళ్యాణోత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ కోలాట నృత్యాలతో గ్రామపురవీధుల నందు ఊరేగింపు నిర్వహించనున్నారు.

### -ఐటీసీ మేనేజర్ రామారావు దంపతులు ప్రత్యేక పూజలు

ఐటీసీ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ రామారావు దంపతులు బూర్గంపాడు మండలం నాగినేని రోల్ రెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్నటువంటి శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించి విజయవంతం చేశారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కొత్త టెండర్లలో కార్మికులకు అన్యాయం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

కొత్త టెండర్లలో రైల్వే కార్మికులకు న్యాయం చేయాలని నాయకులు యండి రాసుద్దీన్, కొత్తపల్లి రఘులు పేర్కొన్నారు. బుధవారం సివిల్ డీజీఎం రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత టెండర్ ప్రకారమే టెండర్లు పిలవాలని కోరారు. సింగరేణిలో సిఎస్పి రైల్వే కాంట్రాక్టు కార్మికులు గత 30 సంవత్సరాలుగా, కోల్ రైల్వే ట్రాన్స్ పోర్టు విభాగంలో 12 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 4 తారీఖు నుండి రైల్వే టెండర్, కాల పరిమితి అయిపోయిందని పేర్కొన్నారు. కొత్త టెండర్లలో 12 మందికి బదులు 7గురుతో టెండర్ పిలవడం, అందులో పేమెంట్ కూడా తగ్గియడం అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే టెండర్ మోడిఫికేషన్ చేసి తిరిగి టెండర్ పిలవాలని కోరారు. పాత ఎస్ఆర్ లో రూ. 38 వేలు ఉండగా, కొత్త ఎస్ఆర్ లో రూ. 24లకు లెక్క తగ్గించారన్నారు. రెండు సంవత్సరాల టెండర్లలో నాలుగు సార్లు డీఏ పెరుగుతుందని, ఈ లెక్కలతో కాంట్రాక్టర్లు ఎవరు కూడా టెండర్ వేయరన్నారు. కొత్త ను పాత మ్యాన్ పవర్ తో పిలవాలని, లేని యెడల కార్మికులు ఆందోళనకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కె. సారంగపాణి, రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శీను, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ కె. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లిలో వైభవంగా శివరాత్రి వేడుకలు..

- టేకులపల్లి బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవం
- శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు..

టేకులపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం,కోయగూడెం పంచాయతీ ఇప్పల తండాలో ని లింగ బసవేశ్వర స్వామి, కొండంగుల బోడు గుట్టపై వెలసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, సిద్ధారం అడవిలోని సోమలింగేశ్వర స్వామి, సంపత్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి, కొప్పురాయిలో, గ్రామాలలో శివరాత్రి పర్వదినాన మండలంలోని ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున 4:30 గంటల నుంచి మంగళ తోరణం కట్టుట, ఐదు గంటల నుండి రుద్రాభిషేకములు ప్రారంభమై ఉదయం 10 గంటల నుండి టేకులపల్లిలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం , సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి అర్చన కార్యక్రమాలు, రాత్రి 9:30 గంటల నుండి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో పరమేశ్వరుడికి ప్రీతిగా మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో అనేక మంగళ ద్రవ్యములతో చేశారు. పెద్ద ఎత్తున భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆ స్వామివారి యొక్క తీర్థప్రసాదలు స్వీకరించారని ఆలయ కమిటీ వారు తెలిపారు.



# ఎన్నో ఏళ్ళ తరువాత రాతిబావి నీళ్ళతో అభిషేకం అందుకున్న శివయ్య

దమ్మపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గురవాయిగూడెం సమీపంలో వేంచేసి ఉన్న దుర్గమ్మగట్టుపై మహాశివరాత్రి పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కుటుంబ సమేతగా అతిపురాతన శ్రీ శంకరగిరి దుర్గేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయుల కాలంలో కాకతీయ వంశంలో చివరి మహారాజు ప్రతాపరుద్రుడు ఆలయానికి సుదూర ప్రాంతంలో రాతిబావిని నిర్మించి ఆ బావిలోని నీళ్ళతో స్వామివారికి అభిషేకం చేసేవారు. కాలక్రమేణ



ఆదరణ కోల్పోయిన ఈ చారిత్రక దేవాలయం శిధిలావస్థకు చేరింది. ఈ మహాశివరాత్రి సందర్భంగా పూర్వవైభవం తీసుకొచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సతీసమేతంగా అత్యంత శ్రమపడి రాతిబావి నీళ్ళతో శివయ్యకు అభిషేకం చేయడంతో హర్షాతిరేకాలు వెల్లివిరిసాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ కాకతీయుల నాటి ఈ దేవాలయానికి పూర్వవైభవం తీసుకొస్తానని సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## ఘనంగా శివరాత్రి పర్వదినం

**- హరహర మహదేవ శంభోశంకర**

**- దుర్గామల్లేశ్వర స్వామి సన్నిధిలో ఎంపి, ఐడిసి చైర్మన్, ఎమ్మెల్యేలు**

దమ్మపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలో పలు శివాలయాలు భక్తులతో బుధవారం కిటకిటలాడాయి. మండల కేంద్రం దమ్మపేటలోని అన్నపూర్ణసమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో, వడ్లగూడెంలో స్వయంభుగా వెలసిన దుర్గామల్లేశ్వరస్వామి గట్టు ఆలయంలో, గుర్వాయిగూడెం గ్రామ సమీపంలో గల కాకతీయుల కాలంనాటి అతి పురాతనమైనటువంటి దుర్గేశ్వరస్వామి ఆలయం, దమ్మపేటలోని గాయత్రీ ఆశ్రమంలో గల అరుణాచలేశ్వరస్వామి వారి ఆలయంలో అనేక మంది భక్తులు తెల్లవారుఝామునుండే ఆలయాల సన్నిధికి చేరుకొన్నారు. దీంతో ఆలయాల వద్ద భక్తులతో కోలాహలం నెలకొంది. భక్తులు శివనామస్మరణతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలువురు భక్తులు ఉపవాసాలు ఆచరించి భోలాశంకరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరపడం జరిగింది. గుర్వాయిగూడెం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల





నుండి వచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయాల్లో శివకల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు చేశారు.

**- అభిషేకాలు నిర్వహించిన నాయకులు**

మండల పరిధిలోని ముష్టిబండ సమీప శ్రీ భువనసుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలు చేశారు.

# హరహర మహాదేవ... శంభో శంకర...

**హరహర మహాదేవ... శంభో శంకర...**

**శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు**

**కిటకిటలాడిన దేవాలయాలు...**

**ప్రత్యేక పూజలతో పరవశించిపోయిన భక్తులు...**

**ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాల్లో సందడి...**

**ఘనంగా మహిమాన్వితుని పర్వదిన సంబరాలు**

**ఆలయాలలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు పండగ పూట పండ్లు, పూలకు రెక్కలు...**

*(పరకాల ప్రభాత వార్త )*

మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.. దానికి తోడు రెండు రోజులు సెలవుల నేపథ్యంలో శైవ క్షేత్రాలకు భక్తులు తరలివెళ్లారు... బుధవారం మహాశివరాత్రి నేపథ్యంలో మెజార్టీ ప్రజలు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. ఓం నమో శివాయా అంటూ శివున్ని స్మరించుకుంటూ ఉపవాస దీక్షలు చేసారు.. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ శివనామ స్మరణతో తరించారు. పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి, శివాలయం, మెట్టుగుట్ట రాజా రాజేశ్వర స్వామి, దేవాలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు... శివరాత్రి నేపథ్యంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసేందుకు మొగ్గు చూపడంతో భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పరకాల నుంచి వివిధ ప్రాంతాలకు శివరాత్రి నేపథ్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం నేపథ్యంలో బస్సుల్లో ఎక్కువ మంది మహిళలే దర్శనమిచ్చారు. ఉపవాస దీక్షల విరమణ దేవాలయాల్లోనే... మహాశివరాత్రి నేపథ్యంలో చాలామంది భక్తులు దేవాలయాల్లోనే ఉపవాస దీక్షలు విరమించారు. మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. దేవాలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.. భక్తులు క్యూలైన్లు పాటించేలా భారీ గేడ్లు ఏర్పాటు చేసారు. ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు వాయిదా వేసారు. దైవ దర్శనాలకు మాత్రమే అనుమతించారు. చిన్న చిన్న దేవాలయాల్లో మాత్రం శివాభిషేకం కోసం భక్తులు పోటీ పడ్డారు. శివునికి అభిషేకం నిర్వహించేందుకు దేవాలయాల్లో టికెట్లు ఏర్పాటు చేసారు.. అభిషేకానికి టికెట్టు తీసుకున్న భక్తులకు మాత్రమే అభిషేకం చేసుకునే వెసులుబాటు కల్పించారు. కొండెక్కిన ధరలు.... మహాశివరాత్రి సందర్భంగా మార్కెట్ జనంతో కిక్కిరిసింది. శివునికి అత్యంత ప్రియమైన బిల్వ ఆకులతో పాటు పూజ సామాగ్రి కొనుగోలు, పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో పూజసామాగ్రి ధరలు మండిపోతున్నా.. జనం కొనుగోలు చేసేందుకు ఆసక్తిని ప్రదర్శించారు. జాగరణ చేయనున్న సందర్భంగా పండ్లను కొనుగోలు చేశారు. పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. పండగ పూట పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. కర్బుజ, తర్బుజా, అరటి, మొసంబి, సంత్రాలు, సపోటా, యాపిల్స్ లతో పాటు ఇతర పండ్ల ధరలు అమాంతం పెరిగిపోయాయి. మొన్నటి వరకు ఉన్న ధరలతో పోలిస్తే రెట్టింపు ధరలకు విక్రయాలు చేసారు. ఐనా ఉపవాస దీక్షల నేపథ్యంలో ధరలను లెక్క చేయకుండా కొనుగోలు చేసారు. పూల ధరలు కూడా రెట్టింపు చేసి విక్రయాలు చేసారు. మొత్తం మీద మార్కెట్ లలో పూలు, పండ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. ధరలను లెక్క చేయకుండా భక్తులు పండ్లు, పూలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు.






## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని మండలంలో భక్తులు బుధవారం భక్తిప్రపక్తులతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కోనేటిబజారులో గల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో గల సదాశివ సోమేశ్వర స్వామి శివాలయం వద్ద, రెడ్డిగూడెంలోని గట్టు పోతురాజు స్వామి ఆలయం, మావిళ్ళవారిగూడెంలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో, వినాయకపురంలోని శ్రీశ్రీశ్రీ యంత్రరాజసహిత కాళేశ్వర స్వామి ఆలయంలో, గుర్రాలచెర్వులో స్వయంభుగా వెలసిన కనకదుర్గమ్మ ఆలయం, నారంవారిగూడెం కాలనీలో గల కాశీనాధుని ఆలయం వద్ద, వేదాంతపురం ఆలయం వద్ద ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నారంవారిగూడెం కాలనీలో వేంచేసి ఉన్న ఒంకార కాశీనాద స్వామి వారి ఆలయంలో, కోనేటి బజార్‌లోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు జరిపి భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి.



## శివాలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం మల్లేశ్వరస్వామి 70వ వార్షికోత్సవం ఘనంగా జరుగుతుంది, బుధవారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు దుర్గ మల్లేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు జారె మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడాల వైపు దృష్టి సారించాలి

*హసన్ పర్తి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త.*



పాఠశాల స్థాయి లోనే ప్రతి ఒక్క రు క్రీడాలవైపు దృష్టి సారించాలని యం. సి. ఏ అధ్యక్షుడు కోడెల మురళి తెలిపాడు. హసన్ పర్తి మండల కేంద్రమం లో గత 3 ంో జు ల ు ంా జరుగుతున్నా క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం జరిగిన వెంకటస్వామి ఎ లేవని వర్సెస్ శ్రీకాంత్ ఎలేవేన్ జట్ల మధ్య పోటీలను ప్రారంభించిన మురళి, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత ముఖ్యంగా విద్యార్థులు క్రీడాలకు దూరమై శారీరకంగా, మానసికంగా బలహీనంగా ఉండడం జరుగుతుందని ఆయన ఆవేదన ను వ్యక్తం చేశాడు. ప్రతి ఒక్కరు ఏదో ఒక్క ఆట ధ్వారా ఆట స్థలంనకు రావాలని యువత ను కోరాడు. ఈ టోర్నమెంట్ లో విజేతలకు లక్ష రూపాయలు బహుమతిగా ఇవ్వానునాట్లు మురళి తెలిపాడు. అనంతరం గ్రామ మాజీ సర్పంచి పుల్ల రవీందర్, ఉప సర్పంచి బల్సు కూరి శ్రీనివాస్, నిర్వాహకులు శశికాంత్, దయాకర్, సతీష్, సాంబయ్య (డోలు ), తిరుపతిలు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# రామలింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కారేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కారేపల్లి సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ నేతలు సందర్శించి, ఆ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి సురేంద్ర శర్మ



అభిషేకం చేశారు. ఎమ్మెల్యేను దేవాదాయ శాఖ ఈవో శాలువతో ఘనంగా సన్మానించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో పర్స ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఎండోమెంట్ ఈవో వేణుగోపాల ఆచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారుఅనంతరం గ్రామస్తులు ఆలయ పురోగతికి పలు సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సమృద్ధిగా పంటలు పండాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయానికి సంబంధించి వచ్చే రహదారి మార్గంలో బీటీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలో పంపుతున్నట్టు తెలిపారు. ఆలయ పరిసరాల్లో గల కోనేరు పూడిక తీయడంతో పాటు ఆలయానికి నీటి సరఫరా జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు తయారు చేయించి నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో కళ్యాణ మండపం విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేస్తానని తెలిపారు గేటు



కారేపల్లి స్మశాన వాటికకు రహదారి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పరసా సనత్ కుమార్ టి పి సి సి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ డైరెక్టర్ దుగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు బానోత్ రామమూర్తి, నాయక్ గుగులోత్ భీముడు, ధారావత్ వినోద్ నాయక్ , వాంకుడోత్ గోపాల్ నాయక్ యాకూబ్ అలీ తొగర శ్రీను మేదరి రాజా ,గుడిపూడి నరసయ్య, సాయిని తిరుపతయ్య , చెరుకూరి వెంకటేశ్వర్లు,కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటి సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బీజేపీ బలపరచిన పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి: గుండా ఉపేందర్‌రెడ్డి

**కూసుమంచి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త ) :** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరచిన తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కోరారు. బిజెపి బలపరిచిన ఎమ్మెల్యే కాంక్షిస్తూ బుధవారం ఆయన కూసుమంచిలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీచర్ల విద్యారంగా సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పోరాడే వ్యక్తి పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని మరియు ఉపాధ్యాయులకు కు శాపంగా మారిన జి. ఓ 317 మరియు జి. ఓ 3 లను పరిష్కరించే సత్తా ఉన్న నాయకుడు ఒక పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని తెలియచేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఐదు డి ఎ ల విడుదల మరియు 2023 వ సంవత్సరం నుండి పీఆర్సీ తదితర విషయంలో ప్రభుత్వంతో పోట్లాడిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి అన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం చొరవ తీసుకొని వాటిని పరిష్కారం కొరకు శాసన మండలి లో గొంతుక వినిపిచ్చే నాయకుడు కూడ ఒక పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన ఉపాధ్యాయుల కు ఇచ్చిన హామీల అమలు కొరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తారని హామీ ఇచ్చారు . టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేవిధంగా ఉపాధ్యాయుల అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని ఈ సందర్భంగా తెలిపారు . పోటీలో ఉన్న మిగిలిన నాయకులు గతంలో చేసిన పనులు కూడ ఒక్కసారి ఆలోచించండి, వారు ఉపాధ్యాయ సమస్యలు పట్ల స్పందించిన తీరు అరుదు. కావున భారతీయ జనతా పార్టీ బలపరచిన తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి వారిని ఆశీర్వదించాలని కోరారు.

# ప్రమాదకరంగా మారిన రహదారి మూల మలుపు

## ప్రమాద సూచికలు విస్మరించిన ఆర్ అండ్ బి

**కారేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాలు రోజుకు ఎక్కడో ఒకచోట జరుగుతున్న క్రమంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర గాయాల పాలు కావడం తరచూ వార్తలు వింటాం అయితే రహదారి మార్గాల్లో ప్రమాదాలు పొంచి ఉన్నచోట ఆర్ అండ్ బి శాఖ పలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయవలసి ఉండగా వాటిని పూర్తిగా విస్మరించడం నేడు ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం



కారేపల్లి డోర్నకల్ ప్రధాన రహదారి మార్గంలో అనేక మూలమలుపులు ప్రమాద భరితంగా ఉన్నాయి. ఎదురుగ వచ్చిన వాహనాలు సమీపంకు వచ్చేంత వరకు కూడా కనిపించనంతగా ఉన్నాయి. అయితే తరచుగా జరిగే ప్రమాదాల వల్ల అనేక మంది గాయాలకు గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు ఈ మార్గంలోనే గత కొన్ని సంవత్సరాల క్రితం వీటి రహదారి ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో అసంపూర్తి పనులు ఉండటం ప్రమాదాలకు నిలువలుగా మారాయి ఇకపోతే కారేపల్లి సంత నుండి బుగ్గ వాగు సమీపం వరకు చుట్టూ సర్కార్ తుమ్మ చెట్లు రోడ్డును కమ్మి వేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందికరంగా మారింది ఈ ప్రాంతంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ఆర్ అండ్ బి శాఖ మాత్రం ప్రేక్షక పాత్ర వహించడం మామూలు అయిపోయింది ఇప్పటికైనా. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మూల మలుపుల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు తోపాటు పెండింగ్ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పూర్వ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణకు ఘనసన్మానం



**వైరా,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** 320ఈ మాజీ గవర్నర్ గాట్ అంబాసిడర్ వైరా లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణకు గండూరి గార్డెన్స్ సూర్యాపేటలో పూర్వ జిల్లా గవర్నర్ల సన్మానోత్సవ వేడుకల్లో జిల్లా 320ఈ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి పూర్వ గవర్నర్‌లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ హోమ్ క్లబ్ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. ప్రతి నూతన గవర్నర్‌కు జిల్లాలో అన్ని క్లబ్‌లు రీజియన్ చైరనమన్‌లు జోన్ చైర్మన్‌లు గవర్నర్ చేపట్టిన సేవా కార్యక్రమాలకు తోడ్పడు తున్నారన్నారు. ప్రభాకర్‌రెడినడ మాట్లాడుతూ పూర్వ గవర్నర్‌లు అందరూ ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా జిల్లాను ముందుకు తీసుకెళ్లారని పూర్వ జిల్లా గవర్నర్‌ను సన్మానించడం ఒక పవిత్ర కార్యక్రమాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవి.ప్రసాద్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ శివశంకర్, సింహాద్రి, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ తుమ్మలూరి మురళీధర్‌రెడినజిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిఎల్‌టి కోఆర్డినేటర్ సతీష్‌కు మార్, కోడి ఒడూరి కృపాకర్, గుడిపూరి వెంకటేశ్వరరావు, మదన్మోహన్ రేపాల, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, చింతోజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం, అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి మందిర వార్షికోత్సవాలను పురస్కరించుకొని భద్రగిరి ఆరాధన పీఠం భద్రాచలం దేవస్థానం కు చెందిన ప్రధాన అర్చకులు, వేదపండితులు శ్రీరామస్వరూప్ ఆధ్వర్యంలో లక్ష్మణ సహిత సీతారామ చంద్ర స్వాములను బుధవారం కామేపల్లి మందిరానికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సీతారామ చంద్ర స్వామిని గ్రామ పొలిమేర నుండి భజనలతో కోలాట నృత్య ప్రదర్శనలతో స్వాగతం



పలికారు.అనంతరం మందిరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై విగ్రహం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు దర్శనమిచ్చారు.భద్రాచలం నుండి రాముడే స్వయంగా వచ్చారని భక్తులు భావించి పూజలు పూజ చేసి దర్శించుకున్నారు.భద్రాచల రాముని కనులారా వీక్షించి భక్తితో తన్మయులైనారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజి, మహంకాళి రామ నర్సింహం గుప్తా, దమ్మాలపాటి శివాజి, బండి శ్రీనివాస్, అజ్మీర నాయక్, శేషారావు, నాగుబండి హన్మంతరావు, పెరుగు సైదులు, వనం సూర్యప్రకాష్, భైరోజు శ్రీనివాసచారి, మేకల నగేష్, మనోజ్‌కుమార్,కోటగిరి రాము, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మందిరంలో అభిషేకం

**వైరా,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:**



వైరాలోని గణేష్ నగర్‌లో ఉన్న శ్రీవరసిద్ధి వినాయక మందిరంలో వ బుధవారం వినాయక స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు గోపూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు, కోశాధికారి రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు, వై.బుచ్చిరామారావు, శ్రీదేవి దంపతులు, పిల్లలమర్రి శ్రీకాంత్, రేచర్ల పద్మావతి తదితరులు అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# తీర్థాల జాతరకు తరలివెళ్లిన భక్తులు

**కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం



తీర్థాల శ్రీసంగమేశ్వరస్వామి వారి జాతరకు కామేపల్లి మండలం నుండి భక్తులు బుధవారం భారీగా తరలివెళ్లారు.వివిధ వాహనాల్లో ప్రత్యేకంగా కుటుంబసమేతంగా తరలివెళ్లి అక్కడ పూజలు నిర్వహించుకున్నారు. మొక్కులు కూడా చెల్లించుకున్నారు.గిరిజనులు సాంప్రదాయ దుస్తులతో జాతరకు తరలివెళ్లటం జరిగింది.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జాతరకు గణనీయంగా భక్తులు తరలివెళ్లి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది.

## భక్తులతో కిటకటలాడిన శివాలయాలు..

**-ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, చైర్మన్**

సత్తుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా శివాలయాలు ముస్తాబయి శివనామ స్వరాలతో ఓం నమశ్శివాయ హరహర శంభో శంకర నినాదాలతో శివాలయాలు మార్మోగాయి. నియోజకవర్గంలోని కల్లూరు తల్లాడ పెనుబల్లి సత్తుపల్లివేఎంసురు మండలాల్లోని పలు గ్రామాల్లో పురాతనమైనటువంటి శివాలయాలు మహాశివరాత్రి పురస్కరించుకొని బుధవారం భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. కల్లూరు మండలంలోని పుల్లయ్య బంజర్ పురాతన శివాలయం పెనుబల్లి మండలం లోని పురాతన నీలాద్రిశ్వర స్వామి ఆలయం సత్తుపల్లి మండలం లో ని కాకర్లపల్లి బేతుపల్లి తుంబూరు గుడిపాడు గ్రామాల్లో ఏం చేసియున్న శివాలయాల్లో ఏంసూరు మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాలు ముస్తాబులు చేయగా భక్తులతో కిటకిట లాడాయి. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామునుంచే అయ శివాలయాలకు భక్తులు అధికంగా చేరుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పలు దేవాలయాల్లో మహా అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే దంపతులు చే ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్నంలోని గుడిపాడు లో ఏం చేసి ఉన్న దేవాలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయము రఘురామిరెడ్డి రాష్ట్ర నీటిపారుదల



సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అయ ఆలయ కమిటీలు వారు ఎమ్మెల్యే కు ఎంపీ, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు లకు సాదరంగా స్వాగతం పలికి వారికి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కనుల పండగ అర్చకులు నిర్వహించగా భక్తులు ఆయా ఆలయాల్లో పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. వీరితోపాటు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు తోట సుజలా రాణి గాదే చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు నరుకుల్ల అప్పారావు దొడ్డ శ్రీనివాసరావు కమల్ పాషా తదితరులు ఉన్నారు.



## పలు శివాలయాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, దాతలను అభినందించిన సండ్ర**

కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మండలంలో గల శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం, రావికంపాడులో గల గంగా దేవుళ్ళు శివాలయాలలో బుధవారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావికంపాడు, లింగాల గ్రామాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను సండ్ర ప్రారంభించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు శ్రీనివాసరావు కుమారులు పోట్రు కిరణ్, ప్రవీణ్ సోదరులు కాశ్మీర మహాదేవ క్షేత్రం దేవాలయ అభివృద్ధికి రూ. 20 వేలు, రావికంపాడు గ్రామంలో ఉన్న గంగా దేవుళ్ళు ఆలయంలో జరిగిన అన్నప్రసాద కార్యక్రమానికి రూ. 5116లు సండ్ర చేతుల మీదుగా ఆ ఆలయాల అధికారికి, కమిటీలకు అందజేసినందులకు గాను సండ్ర వారిని దుశ్శాలువాలతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండల, జిల్లా నాయకులు లక్కినేని రఘు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, పోట్రు కిరణ్, కొరకొప్పు ప్రసాద్, రాచమళ్ళ నాగేశ్వరరావు, దేవరపల్లి భాస్కర్‌రావు, శీలంశెట్టి కిరణ్‌కుమార్, రావి సూర్యనారాయణ, అజ్మీర జమలయ్య, కట్టా అర్లప్ప, పెద్దబోయిన నారాయణరావు, బొల్లం వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల వెంకటేశ్వరరావు, సామేలు, దార్ల నరసింహారావు, చారుగుండ్ల సందీప్, ఖమ్మంపాటి రమేష్, బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ, రామవరపు ప్రసాద్, నల్లమోతు సతీష్, వాసిన నారాయణరావు, జినుగు శ్రీనివాసరావు, దేవరపల్లి నాగ ప్రసాద్, బీరెల్లి పురుషోత్తం, మాదాల రవి, మాదాల వెంకటేశ్వరరావు, బివి తదితరులు పాల్గొన్నారు.






## కల్లూరు మండలంలో శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

**- శ్రీ కాశ్మీర మహక్షేత్ర దేవాలయంలో ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక పూజలు**

**- అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శివాలయాలన్నీ శివ నామ స్మరణతో మార్మోగాయి. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాల్లో పోటేతిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పుల్లయ్య బంజర్‌లో గల శ్రీ కాశ్మీర మహాశైవ క్షేత్రం శివాలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు మాడిశెట్టి వెంకటేష్,





దేవాదాయ శాఖ సూపర్‌వైజర్ ఎస్‌విడి ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లు ఆలయానికి రాగా ఆలయ కమిటి సభ్యులు వారికి పూర్ణకుంభంతో ఎదురేగి, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, నాయకులు పసుమర్తి చందర్‌రావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బందెల రాధాకృష్ణమూర్తి, మాడిశెట్టి శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్, బొల్లం ఉపేందర్ గౌడ్, తండు రాములు, లాల్‌సింగ్, రంగు లక్ష్మణరావు, బుర్రి వీరయ్య, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయ నిర్మాణానికి పలువురు దాతలు చేయూత

సత్తుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సమయం సమీపిస్తున్న దృష్ట్యా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని కమిటీ బాధ్యులకు అందజేస్తున్నారు. జీవి మాల్ మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం ఉమా దేవాలయానికి వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా గుడిమెట్ల రామకృష్ణ నాగమణి కుమారులు గుడిమెట్ల అనిల్ కుమార్ (యూఎస్‌ఏ )మాధురి చిరంజీవి మానవ విత్ లో ఆలయానికి వచ్చి తమ వంతు ఆర్థిక సహాయంగా రూ 11,116 రూపాయలు కమిటీ వారికి అందజేశారు. అలాగే జంగాల శ్రీనివాసరావు పద్మావతి ల ఆలయానికి వచ్చి రూ11,116 రూపాయలు ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. వీరు లోగడ రూ5221 రూపాయలు ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. అదే విధంగా వడ్లపూడి భాస్కరరావు సునీత చిరంజీవిలు చూడామణి,రవళి, వైష్ణవి డాక్టర్ రెసిడెన్సి వారు వంగరి పద్మారావు లు విగ్రహ దాతలుగా రూ11,116 రూపాయలు వాగ్దానం చేసి ఆలయ కమిటీకి రూ3000 రూపాయలు అందజేయడం జరిగింది. ఎలగందల పుల్లాచారి రమాదేవి అల్లుడు చిలుకూరి రవితేజ జీవన దుర్గ లు రూ5,116 రూపాయలు ఆలయ కమిటీ కి అంద చేశారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేసిన పై దాతలకు వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని ఆలయ కమిటీ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాగాల చంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లను స్వామివారి శేష వస్త్రాలతో పై దాతలను ఘనంగా సన్మానించడం జరిగింది.

## శారీరక దారుడ్య పోటీల్లో సత్తుపల్లి యువకునికి ఐదవ స్థానం

**- మిస్టర్ ఆంధ్రగా కంచెటి కోటేశ్వరరావు**

సత్తుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



ఈనెల 25న చింతలపూడి లో జరిగిన మిస్టర్ ఆంధ్ర దేహదారిద్య పోటీలో సత్తుపల్లి కి చెందిన కంచెటి కోటేశ్వరరావు కు ఐయిదవ స్థానం దక్కింది. 60 కేజీల విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానం దక్కించుకోవడం ద్వారా మిస్టర్ ఆంధ్రగా నిలిచి సర్టిఫికెట్, మెడల్ బహుమతిగా అందుకున్నారు. కోటి గ్రౌండ్ ఫిట్నెస్ సెంటర్ (కే జి ఎఫ్) ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శారీర దారుణ్యాన్ని సహజంగా తగ్గించుకునే విధానం పై శిక్షణ ఇస్తున్నారు. అతనికి గతంలోనూ విజయవాడ ,ఇల్లందు తదితరచోట్ల దారుడ్య పోటీల్లో కోటేశ్వరరావు బహుమతులు అందుకున్నారు. జాతీయస్థాయిలో విజేతగా నిలవాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కోటేశ్వరరావు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం సృజన సేవా సమితి కోటేశ్వరరావును అభినందించింది.

# శ్రీకాంతానాయకేశ్వరీ సహిత శ్రీవైద్యనాధస్వామి కళ్యాణోత్సవం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామం నందు గల శ్రీవైద్యనాధస్వామి దేవాలయం నందు మహాశివరాత్రి పర్వదినోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదేవాలయం నందు శ్రీకాంతానాయకేశ్వరీ సమేత శ్రీవైద్యనాధస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు దేవాలయంను



సందర్శించి అత్యంత భక్తి, శ్రద్ధలతో పూజలు చేసారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పరమేశ్వరుడుని దర్శించుకున్నారు. శ్రీవైద్యనాధస్వామి దేవాలయం ప్రక్కన గల కత్తువవాగులో భక్తులు మైల స్నానాలు పూర్తి చేసుకున్నారు. అలాగే,



శ్రీవైద్యనాధస్వామి దేవాలయంను భక్తులు సందర్శించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఓం నమశివాయ, హరహర మహదేవ, శివోహం అంటూ భక్తులు చేసిన శివనామ స్మరణతో దేవాలయ పరిసరాలు మారు మ్రోగాయి. శ్రీస్వామి వారి కళ్యాణోత్సవంను ఆదేవాలయం అర్చకులు పురాణం దివాకర్, పురోహితులు జక్కేపల్లి పావయ్యశాస్త్రీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పులిహోర వంపిణీ చేసారు. అలాగే, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రమణ్యంతో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, వాసవి క్లబ్ ప్రతినిధులు భక్తులకు పులిహార, పానకంను పంపిణీ చేసారు. అంతేకాక, భక్తరామదాసు యూత్ ఆధ్వర్యం లోను, స్థానిక రియల్ ఎస్టేట్ పట్టణ సంఘం అధ్యక్షుడు గుండా బ్రహ్మం ఆధ్వర్యంలోను, గంగమ్మ గుడి వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలోను పులిహోర, మజ్జిగ, మంచి నీరును భక్తులకు పంపిణీ చేసారు. అలాగే, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు పంపిణీ



చేసారు. అంతేకాక, నేలకొండపల్లి లోని శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామం లోని వివిధ శైవ, వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. దేవాలయాల ప్రాంగణాలు అంతా శివ నామస్మరణతో మారుమ్రోగిపోయాయి.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మనువాదుల పై రాజీలేని పోరాటం చేయాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** దళితులు అందరూ ఐక్యమై మతోన్మాద, విచ్చిన్నకర శక్తులు, మనువాదుల పైన రాజీలేని పోరాటాలు చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పాలేరు డివిజన్ అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం అధ్యక్షుడు పొట్టపింజర స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాలతో కెవిపిఎస్ ఏర్పడిందని ఆయన చెప్పారు. దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై కెవిపిఎస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించి అగ్రభాగాన నిలిచిందని ఆయన చెప్పారు. ఎటువంటి వివక్షతలు లేని సమసమాజం కోసం కెవిపిఎస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కెవిపిఎస్ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు పెదపాక భాస్కర్, పొట్టపింజర స్టాలిన్, నాయకులు పెదపాక మల్లేశ్వరరావు, పుణ్యవతి, పద్మ, బొడ్డు మధు, బొడ్డు వీరస్వామి, కళ్యాణ్, రేణు, వెంకటేష్, రాము, యల్లయ్య, శ్రీను, నవీన్, వినయ్ పాల్గొన్నారు.

# గణపేశ్వరాలయంలో రాయల దంపతుల ప్రత్యేక పూజలు

**కూసుమంచి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా శ్రీ గణపేశ్వరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పరమ శివుడు రాష్ట్ర ప్రజలను సంతోషంగా



చూడాలని ఆకాంక్షించారు.. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు రాయల నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు.. గణపేశ్వర స్వామి వారి ఆశీస్సులతో రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లాలని, సంక్షేమ, అభివృద్ధి ఫలాలతో ప్రజలు సుఖసంతోషాలతో విలసిల్లాలని ప్రార్థించినట్లు రాయల నాగేశ్వరరావు తెలిపారు.

## పరమశివున్ని దర్శించుకున్న ప్రముఖులు

**కూసుమంచి శివాలయానికి పోటెత్తిన భక్తులు...**



**కూసుమంచి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) :** కూసుమంచి లోని శ్రీ గణపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, ఖమ్మం ఎంపీ రామ సహాయం



రఘురాంరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయం దర్శించుకుని పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేలాది మంది భక్తులతో పోటెత్తిన తీర్థాల

## సంగమేశ్వరుని దర్శించుకున్న ఎంపీ రామ సహాయం

**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వరుని జాతరకు లక్షలాది జనం తరలి వచ్చారు. బుధవారం అర్ధరాత్రి నుంచి సంగమే శ్వర ఆలయానికి చేరుకొని త్రివేణి సంగమం పుణ్య స్థానంలో ఆచరించి తమ పూర్వీకుల



పితృదేవతలకు పిండ ప్రదానాలు సమర్పించుకు న్నారు. ఆలయంలో ఖమ్మం రూరల్ మండలం తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థాల జాతర



రావడానికి ఖమ్మం నుండి కామం చికల్ మీదుగా తీర్థాలకు రావడానికి రహదారి, పల్లెగూడెం నుండి తీర్థాలకురావడానికి రహదారులు ఉన్నప్పటికీ ఈ రహదారి నుండి వచ్చే వాహనదారులఏర్పాటు చేసినటువంటి పార్కింగ్ స్థలాల్లో వాహనాలు నిలపకుండా వాహనాలను రోడ్లపై నిలపడంతో వందలాది వాహ నాలు ట్రాఫిక్‌లోచిక్కుకుపోయాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చే వాహనదారుల వాహనాలు ట్రాఫిక్ లో చిక్కుకుపోవడంతో కొంతమంది భక్తులు ఆలయానికి కాలినడకన వెళ్లి మొ క్కులుచెల్లించు కున్నారు. వెంటనే రూరల్ సీఐ ముష్కరాజ్ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది. సంగమేశ్వరుని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యులు వ ద్దిరాజు రవిచంద్ర దర్శించుకొని



.ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు , పొంగులేటి క్యాంపు కార్యాల యం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, ఖమ్మం మేయర్



పూనకొల్లు నీరజ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు,, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, సంగమేశ్వరుని దర్శించుకున్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మునగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆకుపాముల లో బుధవారం దేవాలయం లో నిర్వహించిన అన్నదాన



కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. పండుగల సందర్భంగా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు, రామ్ రెడ్డి, విలాస కవి రామరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు
# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త: గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు



పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఒలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది. బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో '1' నెంబరు వేయాలి. ఎన్నికల అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

**ఓం నమ: శివాయ శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది**

**విస్తృత ఏర్పాటు చేసిన అధికారులు, ఆలయ కమిటీ**

**భక్తుల కోసం ప్రత్యేక బస్సులు**

వైరా,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త): మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శివాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ముస్తాబు చేశారు. స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామున భక్తులు పోటెత్తారు. బుధవారం అంకురార్పణ ధ్వజారోహణ హోమం వంటి పూజా కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహించారు. లింగోర్బవ సమయంలో శ్రీరామలింగేశ్వరస్వామి వారికి మహా రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం సామూహిక అభిషేకాలు నిర్వహించిన తర్వాత భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైరా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

### ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం , ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వం రాహుల్‌గాంధి పేరిట పూజలు**

**జాతరలో చిన్ననాటి మిత్రులతో కలిసి మిఠాయిలు కొనుక్కొని సందడి**

**మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మల్లు**

వైరా,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమంగా ఉండాలని ఆ



శివపార్వతులను వేడుకున్నట్లు డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మల్లు అనానసరు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయంలో మధిర నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దేశప్రతిపక్ష నేత రాహుల్‌గాంధి తండ్రి రాజీవ్‌గాంధి కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షిం చారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైరమన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, మున్సిపాల్ మాజీ చైర్పర్సన్సూతకాని జైపాల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు

**వచ్చేనెల రెండవ తేదీ వరకు ఆధ్యాత్మిక వేడుకలు**

**రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న భక్తజనం.**

**కరుణగిరి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం**

**కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాధ్యూ వరప్రసాద్ రాజు**

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సుప్రసిద్ధ కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాధ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవములు వచ్చేనెల రెండవ తేదీ వరకు జరుగుతున్నాయన్నారు. ఈ వేడుకలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నుంచి వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలియజేశారు. ఈనెల 27 గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్.సి.యం ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పతాకావిష్కరణ చేసి దివ్య బలి పూజతో మహోత్సవములను ప్రారంభించనున్నారని తెలిపారు. ఈనెల 28వ తేదీ శుక్రవారం ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ఎస్ వి డి ఫాదర్ బెన్నీ చే ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రసంగం, స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.ఈ నెల 1వ తేదీన ఖమ్మం మేత్రాసనం విశ్రాంత పీఠాధిపతి మైపన్ పాల్ చే ప్రత్యేక దివ్య బలి పూజ ఉంటుందన్నారు. కరుణామయని రథంతో ప్రదక్షణ, తప్పిపోయిన



కుమారుడు నాటక ప్రదర్శన ఉంటుందని ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు. చివరి రోజు మార్చి రెండవ తేదీ ఆదివారం ఉదయం కర్నూలు పీఠకాపరి డిడి గోరంట్ల జ్యానేష్ , ఖమ్మం మేత్రాసనం పీఠాధిపతి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ , మత గురువుల ఆధ్వర్యంలో పండుగ సమిష్టి దివ్య బలి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ దివ్యపూజ అనంతరం పురుషులకు ,మహిళలకు విడివిడిగా కోలాటం పోటీలు నిర్వహిస్తామని , విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందని , నాలుగు రోజులపాటు జరిగే కరుణగిరి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని , వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు.